జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా
పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 145 | హైదరాబాద్, ఆగష్టు 08 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# భూమాత ఒడిలో వాలిపోయిన పొద్దు..

## విప్లవ జోహార్లతో కన్నీటి వీడ్కోలు..

## అధికార లాంచనాలతో ముగిసిన గద్దర్ అంత్యక్రియలు






హైదరాబాద్ : పొడుస్తున్న పొద్దు అస్తమించింది.. ఆ పొద్దు ఇక సెలవంటూ భూమాత ఒడిలో వాలిపోయింది. కడసారి చూపు కోసం బండెనక బండి కట్టి తరలొచ్చిన జనం.. వాలిపోతున్న పొద్దుకు విప్లవ జోహార్లతో కన్నీటి వీడ్కోలు పలికారు. ప్రజా గాయకుడు గద్దర్ అంతిమ సంస్కారాలు బౌద్ధ సంప్రదాయం ప్రకారం నిర్వహించారు. గద్దర్ అమర్ రహే అంటూ అభిమానులు నినదించారు. అల్వాల్‌లోని మహాబోధి విద్యాలయంలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో గద్దర్ అంతిమ సంస్కారాలు ముగిశాయి. గద్దర్ అంత్యక్రియలను ఆయన పెద్ద కుమారుడు సూర్యుడు నిర్వహించారు. మహాబోధి విద్యాలయాన్ని గద్దరే స్థాపించారు. ఇక గద్దర్ అంత్యక్రియల సందర్భంగా ఆయన భార్య విమల, కుమారుడు సూర్యుడు, కూతురు వెన్నెల బోరున విలపించారు. గద్దర్ అంత్యక్రియల నేపథ్యంలో మహాబోధి విద్యాలయం జనసంద్రంగా మారింది. అంతిమ సంస్కారాలకు రాజకీయ నాయకులు, మేధావులు, కవులు, కళాకారులు భారీగా తరలివచ్చారు.ప్రజా గాయకుడు గద్దర్ (74) ఆదివారం కన్నుమూసిన సంగతి తెలిసిందే. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో ఉన్న అపోలో స్పెక్ట్రా దవాఖానలో ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. గద్దర్ కొద్ది రోజుల కిందట గుండెపోటుతో దవాఖానలో చేరి చికిత్స పొందుతున్న ఆయనకు ఈ నెల 3న బైపాస్ సర్జరీ జరిగిందని, కోలుకుంటున్నారని వైద్యులు ప్రకటించారు. ఊపిరితిత్తులు, మూత్ర సంబంధిత సమస్యలతో బాధపడుతున్న గద్దర్ ఆరోగ్యం ఆదివారం మరింత క్షీణించింది. మధ్యాహ్నం 3 గంటలకు మృతి చెందినట్టు వైద్యులు ప్రకటించారు.ప్రజా గాయకుడు గద్దర్ పార్థివదేహానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నివాళులర్పించారు. అల్వాల్‌లోని గద్దర్ నివాసానికి సోమవారం సాయంత్రం కేసీఆర్ చేరుకున్నారు. అనంతరం గద్దర్ భౌతికకాయానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం ఓదార్చారు. సీఎంతో పాటు మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, రసమయి బాలకిషన్, చంటి క్రాంతి కిరణ్, మైనంపల్లి హన్మంత్ రావు, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు నివాళులర్పించారు.

## గద్దర్ అంతిమయాత్రలో ..

## పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...

**గద్దర్ మృతి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరని లోటు...**
**గద్దర్ ఆశయాల కోసం పార్స్ పోరాటం చేస్తుంది...**
**ఆట, పాట ద్వారా ప్రజలను మేల్కొలిపే గద్దర్ వారసత్వాన్ని కొనసాగించాలి...**



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): గద్దర్ లేని లోటు బహుజన జాతి మొత్తానికి తీరని లోటుగా మిగులుతుందని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు. గద్దర్ భౌతిక కాయాన్ని సందర్శించి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గద్దర్ లాగ బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుడు ముస్ముందు ఎవరొస్తారని అన్నారు.గద్దర్ లేని లోటు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీర్చలేనిది అని అన్నారు.అభిమానులు కోకొల్లలు గా ఉన్నా కావలసింది వారసులు అని, గద్దర్ లాగ బహుజన రాజ్యం కోసం పాటుపడే వ్యక్తులు ఆయన ఆశయాల కోసం పోరాడే వ్యక్తులు ముందుకు రావాలన్నారు.తన ఆట, పాట ద్వారా బహుజన జాతి ఐక్యతకు, సమస్యలపై పోరాడిన గద్దర్ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని బహుజనులు అందరు ముందుకు రావాలన్నారు.అంబేద్కర్, పూలే, గద్దర్ వారసులను ఏకం చేసి వారి ఆశయాలను, బహుజన రాజ్యాధికారం సాధించడానికి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కృషి చేస్తుందన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్ పార్థివదేహానికి సీఎం కేసీఆర్ నివాళులు



హైదరాబాద్ : ప్రజా గాయకుడు గద్దర్ పార్థివదేహానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నివాళులర్పించారు. అల్వాల్‌లోని గద్దర్ నివాసానికి సోమవారం సాయంత్రం కేసీఆర్ చేరుకున్నారు. అనంతరం గద్దర్ భౌతికకాయానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులు ఓదార్చారు. సీఎంతో పాటు మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, రసమయి బాలకిషన్, చంటి క్రాంతి కిరణ్, మైనంపల్లి హన్మంత్ రావు, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు నివాళులర్పించారు.దివంగత గద్దర్ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు. గద్దర్ ఆత్మకు శాంతిచేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. గద్దర్ కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పిన ముఖ్యమంత్రి.

## సియాసత్ ఎడిటర్ మృతి పట్ల సీఎం కేసీఆర్ సంతాపం



హైదరాబాద్ : సియాసత్ ఉర్దూ దినపత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ మృతి పట్ల ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు సంతాపం ప్రకటించారు. ఆయన మరణం ఉర్దూ పత్రిక ప్రపంచానికి తీరనిలోటని సీఎం పేర్కొన్నారు. పత్రికా సంపాదకుడిగా తెలంగాణ ఉద్యమంలో అలీఖాన్ పోషించిన పాత్రను, వారి సేవలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజా గాయకుడు గద్దర్ అంతిమయాత్రలో ఛాతి నొప్పితో అలీఖాన్ కింద పడిపోయారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. జహీరుద్దీన్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఎల్‌బీ స్టేడియం నుంచి అల్వాల్ వరకు నిర్వహించిన గద్దర్ అంతిమయాత్రలో జహీరుద్దీన్ పాల్గొన్నారు.

## నేతన్నల కోసం చేనేత మిత్ర..

**ఈ నెల నుంచే ప్రతి మగ్గానికి రూ. 3 వేలు: మంత్రి కేటీఆర్**



హైదరాబాద్ : రాష్ట్రంలోని నేతన్నల కోసం చేనేత మిత్ర అనే పథకాన్ని ఈ నెల నుంచే అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. చేనేతమిత్ర పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు రూ. 3 వేలు ఇస్తామన్నారు. మన్నెగూడలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.చేనేత మీద 5 శాతం జీఎస్టీ వేసిన మొట్టమొదటి ప్రధాని మోదీ అని కేటీఆర్ మండిపడ్డారు. చేనేత వద్దు.. అన్ని రద్దు అనేలా కేంద్రం తీరు ఉందని ధ్వజమెత్తారు. కేంద్రం చేనేతకారులపై మరిన్ని భారాలు వేస్తుందన్నారు. చిన్నప్పుడు చేనేతకారుల ఇంట్లో ఉండి సీఎం కేసీఆర్ చదువుకున్నారు. చేనేత కార్మికుల గురించి సీఎం కేసీఆర్‌కు తెలిసినంత ఎవరికి తెలియదు. సీఎం కేసీఆర్ చేనేతకు చేయూత పథకం తీసుకొచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు.

**చేనేతలకు రూ. 200 కోట్ల రుణాలు..**

చేనేతలకు డీసీసీబీ, టెస్కాబ్ ద్వారా రూ. 200 కోట్ల రుణాలు అందిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. చేనేతలు తమ నివాసాల వద్ద షెడ్ నిర్మించుకునేందుకు సాయం చేస్తామని ప్రకటించారు. నేతన్నకు చేయూత ద్వారా 59 నుంచి 75 ఏండ్ల వరకు బీమా అమలు చేస్తున్నాం. ఈ పథకం ద్వారా రూ. 5 లక్షల బీమా కల్పిస్తామన్నారు. చేనేత హెల్త్ కార్డుల ద్వారా ఓపీ సేవలకు రూ. 25 వేలు ఇస్తామని ప్రకటించారు.




## బిల్లులు రావడంలేదని సర్వసభ్య సమావేశం బహిష్కరణ



శంకరపట్నం ఆగస్టు 07 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కరీంపేట గ్రామపంచాయతీకి కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలైన నిధులను గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు తీసుకోకుండా అధికారులు నిలుపుదల చేసి పాలకవర్గంను ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ వనపర్తి మల్లయ్య తెలియజేశారు. ఉపసర్పంచ్ కుమారస్వామి, వార్డు సభ్యులు స్వరూప, రాయమల్లు, తిరుపతి, రాజేశంలు నిరాసనలో పాల్గొన్నారు.

## మిషన్ ఇంద్రధనస్సుతో చిన్నారులకు ఆరోగ్యం

చేవెళ్ల ఆగస్టు 7 (ప్రజాపాలన):మిషన్ ఇంద్రదనస్సుప్రత్యేక పథకము ద్వారా ఆరోగ్య వైద్యశాఖ వారు రాష్ట్ర మొత్తం మీద ఎవరైనా పసిపిల్లలు ఏవైనా కారణాలవల్ల టీకాలు తీసుకోవడంలో నఫలీకృతం అయినటువంటి వారికి ప్రత్యేకంగా ఆగస్టు 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు అలాగే అక్టోబర్లో 9 నుండి 14 వరకు ప్రత్యేక డ్రైవ్ పెట్టి వ్యాక్సిన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ వైద్య అధికారి బివి రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల డివిజన్లోని మైనా బాద్ పెద్ద మంగళారం గ్రామం సబ్ సెంటర్లో టీకాలు వేసుకొని ఏడుగురు పసిపిల్లలను గుర్తించి వ్యాక్సినేషన్ వేశారు. అలాగే షాబాద్ మండలంలోని చందన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని రుద్రారం లో 2 ఇద్దరికి హైదరాబాద్ భ్రమలో 14 మందికి దోషాల గ్రామంలో 12 మందికి తాళ్లపల్లి గ్రామంలో 11, కంగారుపల్లి ఆరోగ్య కేంద్ర 1, లో 6 ఆగురు శంకర్పల్లి 2, లో నలుగురికి రావులపల్లి లో ఇద్దరికీ బుల్కాపూర్ లో ఒకరికి టీకాలు వేశారు..ఎవరైనా పిల్లలు ఏ కారణాల వలన వ్యాక్సిన్ తీసుకోవడం తప్పిపోయి ఉంటే వారిని ప్రత్యేకంగా గుర్తించి వారికి వ్యాక్సిన్ చేయడం ఆరోగ్య శాఖ సిబ్బంది కర్తవ్యంగా భావించి అందరికీ టీకాలు వేయించాలని, అలాగే ఎవరైనా సరైన సమయంలో పసిపిల్లలకు టీకాలు వేయించిన పక్షంలో ఈనెల ఆగస్టు 7వ ఏడవ తేదీ నుంచి 12వ తేదీ వరకు సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు అక్టోబర్ 9వ తేదీ నుంచి 14వ తేదీలలో వ్యాక్సినేషన్ వేసుకోవాలని సూచించారు... ఈ కార్యక్రమంలో వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు. ఈ పర్యటనలో జిల్లా టీకా అధికారి డాక్టర్ శ్రీమతి స్వర్ణ కుమారి గారు ఉప జిల్లా ఆరోగ్య వైద్యాధికారి చేవెళ్ల డివిజన్ డాక్టర్ దామోదర్ గారు మొయినాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీమతి వాణి గారు మరియు స్థానిక సూపర్వైజర్ శ్రీమతి సునీత మరియు ఆశాలు వర్కర్లు పాల్గొన్నారు..

## ప్రజా గాయకుడు గద్దర్ కు నివాళులు



శంకరపట్నం ఆగస్టు 07 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు యుద్ధ నౌక గద్దర్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ ఎర్రజెండాను ఎరుపెక్కించిన విప్లవాల యుద్ధనౌక, చీమలదండు కదలినై పాముల గుండెల్లో అదిరినై అంటూ గొంతు ఎత్తి గర్జించి పాడి నెమలి పించం వలె ఆటలాడిన గద్దర్ అన్నకు లాల్ సలాం అంటూ విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కన్నం సదానందం, కార్యవర్గ సభ్యుడు తాడవేణి రవి , గద్దర్ అభిమానులు గోదారి లక్ష్మణ్, వంగ బిక్షపతి, దుర్గం మారుతి, బూర్ల మొగిలి, తాళ్లపల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్‌కు అశ్రునివాళి



సాంస్కృతిక విప్లవ యోధుడు, పాటల యుగానికి పతాక, మానవతామూర్తిపాటతో, మాటతో, నాట్యంతో ప్రజల హృదయాలను కొల్లగొట్టిన సామాజిక విప్లవ కారుడుతెలంగాణ గుండె చప్పుడుని వినిపించి, తల్లి హృదయ వేదనను పలికించి..పాలక వర్గాల గుండెల్లో సింహామై గర్జించినవాడుఅడవిలోని ఆదివాసీల వేదనను డప్పుమీద పలికించిన వీరబాహుడు దళితుల రక్త బిందువుల నుంచి దళిత పులుల వీరగాథలను వినిపించి దళిత పోరాటానికి డప్పులు మోగించిన గద్దరన్న మరణానికి ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ, కత్తి పద్మారావు ప్రగాఢ సంతాపం తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఈ పాటల తూటా మన భౌషత్ తరాలకు గుర్తుండి పోవాలంటే తెలంగాణ ప్రభుత్వం వెంటనే హైదారాబాద్ ట్యాంక్ బండ్ మీద ప్రజా గాయకుడు "గద్దర్" గారి విగ్రహాన్ని నెలకొల్పాలని, అదే విధంగా గద్దర్ గారి కుటుంబానికి కనీసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని, మరియు గద్దర్ గారి పేరు మీద పార్కు ఏర్పాటు చేయాలని, ఆంధ్ర ప్రదేశ్ దళిత J.A.C తరపున డిమాండ్ చేస్తున్నాం...నత్తా నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దళితజెఏసి



ఉస్మానియా యూనివర్సిటీలో మెడిసిన్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థికి గౌరవనీయులు డాక్టర్ బాలకృష్ణ చేతుల మీదుగా రూ. 42,000/- విలువ కలిగిన ట్యాబ్ ని అమ్మ సేవా సమితి సభ్యులు బహుకరించారు

## వల్లీ సుధాకర్ రావు కు నివాళులు అర్పించిన పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): వల్లీ సుధాకర్ రావు మృతి పట్ల పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్, స్నేహ టీవి, మాస్టర్ కీ ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం శ్యామల రెసిడెన్సీ, ఈవీవీ కాలనీ, నెక్నంపుర్, మనికొండ లో జరిగిన వల్లీ సుధాకర్ రావు ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన ఫోటో కి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వల్లీ సుధాకర్ రావు కుమారులు వల్లీ మహీధర్, ఐ ఆర్ ఎస్ ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కటికల శివ భాగ్యారావు తో పాటు మహీధర్, ప్రొఫెసర్ ఆర్ శ్యామ్ సుందర్,ఎస్.రామకృష్ణ , ఇనుగాల భీమరావు,జె.మాధవరావు, వి.ఆదిరాజు తదితరులు పాల్గొన్నారు.

# "తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య" పై సినిమా నిర్మిస్తాం....



జగిత్యాల: భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం అంటూ తెలంగాణ ప్రజల కోసం ప్రాణాలను అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పై సినిమా నిర్మిస్తాం అని వర్గాలకు చెందిన కుల సంఘాల జిల్లా అధ్యక్షులు , ప్రజా సంఘ నాయకులు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు అన్నారు. జగిత్యాల పట్టణంలోని బి ఎల్ మినీ ఫంక్షన్ హాల్, హనుమాన్ వాడ లో "దొడ్డి కొమరయ్య సొసైటీ", "దొడ్డి కొమరయ్య మూవీ నిర్మాణ తెలంగాణ రాష్ట్ర కమిటీ" ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ తొలి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న వీరుల చరిత్రలు బయటికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దొడ్డి కొమరయ్య చిత్రానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకడం శుభ పరిణామం అన్నారు. బడుగు బలహీన వర్గాలు ఇలాగే కలిసి ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమానికి దొడ్డి కొమరయ్య సినిమా దర్శకుడు యం. సేనాపతి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా అన్ని కుల సంఘాల జిల్లా అధ్యక్షులు, ప్రజా సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎం. సేనాపతి దొడ్డి కొమరయ్య పై సినిమా తీయడం నిజంగా మంచి ప్రయత్నం అని అన్నారు. మన తెలంగాణ వీరుల చరిత్ర ఇప్పటికైనా బయటికి రావడం ఎంతో సంతోషించాదగ్గ విషయమని అన్నారు. దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య మూవీ నిర్మాణానికి సపోర్టుగా తెలంగాణలోని అన్ని జిల్లాలలో అన్ని కులాలతో, ప్రజా సంఘాలతో, అన్ని వర్గాల ప్రజలతో కలిపి జిల్లా కమిటీలు వేస్తున్నామని తెలిపారు. దొడ్డి కొమరయ్య మూవీ నిర్మాణం లోకి సహ–నిర్మాతులుగా మానాల కిషన్, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, చేని నగేష్, మరివల్లి నారాయణ చేరారు. దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ జగిత్యాల జిల్లా కమిటీకి చైర్మన్గా మానాల కిషన్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లం మల్లేశం, అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేశం, జిల్లా గ్రంథాలయ చైర్మన్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, బాగోతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకారి శంకర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు మరి పెల్లి నారాయణ, పూసల సంఘం రాష్ట్ర నాయకులు చేని నగేష్, పూసల సంఘం జిల్లా అధ్యక్షులు చేని సురేందర్, గౌడ , ఎంబీసీ జిల్లా అధ్యక్షులు చదువుల కోటేశ్వరరావు, శాలివాహన జిల్లా అధ్యక్షులు కిషన్, మేర సంగం జిల్లా అధ్యక్షులు రాపర్తి సత్యం, విశ్వబ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు టీవీ సత్యం, జంగం సంఘం గుంటి జగదీశ్వర్ అడ్వకేట్, బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు వారణాసి తిరుమలయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు బండ శంకర్, బిజెపి పార్టీ నుంచి జున్ను రాజేందర్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కొంగార పవన్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు శ్రీహరి, కార్తీక్ కుమార్ ప్రజాపతి, రమేష్ ప్రజాపతి సర్పంచ్, అనిల్ ప్రజాపతి ఎంపిటిసి, కవి, గాయకులు చత్రపతి శ్రీనివాస్, కుమ్మరి సంఘం స్టేట్ సెక్రటరీ కనకయ్య ప్రజాపతి, ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్, సిపిఐ నాయకులు చిన్న విశ్వనాథం, మేరు సంఘం ఉమ్మడి జిల్లా అడక్ కమిటీ, రాష్ట్ర కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, మేరు సంఘం జిల్లా అడక్ కమిటీ కో కన్వీనర్ రాపర్తి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ ఒక ధృవ తార- రాలిపోయింది

ప్రపంచ విఖ్యాత జానపద కళాకారుడు గాయకుడు నటుడైన గుమ్మడి విఠల్ రావు ఉరప్ గద్దర్ అందరిలానె అమరుడైనారు. పూలె అంబెద్కర్ రాజ్యధికార సమితి తరపున ఆయన కుటుంభానికి ప్రగాడ సంతాపాన్ని తెలుపుతు గద్దర్ గారి అకాలమరణానికి తీవ్ర సంతాపాన్ని తెలుపుంటున్నాను. 1949 తూప్రాన్ మెదక్ జిల్లాలో జన్మించిన విఠల్ రావు ఉస్మానియాలొ ఇంజనిరింగ్ చదువుతు వదిలెసి తర్వాత కెనరా బ్యాంక్ లొ ఉద్యోగం చెస్తు దాన్ని కూడ వదిలెసి ప్రజ ఉద్యమాలలొ నక్సల్ ఉద్యమాలలొ ప్రధాన పాత్ర పొషించి గుండె నిండ తుపాకి గుండ్లు దిగిన వెన్నెముకను అంటి పెట్టుకుని ఒక బులెట్ చాలా యెండ్ల నుండి వున్న బ్రతికి పాటకు ప్రాణం పొస్తున్న గద్దర్ నిన్న గుండె సంభిదిత వ్యాదితొ ఆపరెశన్ జరిగిన తర్వాత మరణించటం అందరిని ఒక్క సారి తీవ్ర దిగ్భ్రాంతికి గురించెసినది. హైద్రాబద్ లొ ఉంటున్న నెను గద్దర్ గారిని 2సార్లు సమాంతర వరుణ్ గారి దగ్గర లక్డికపూల్ లొ కలిసినను మనిషి అందరితొ ఆప్యాయంగా మాట్లాడె వారు. చివరి సారి 25 వ తెది జనవరి 2023 లొ మాట్లడి మీరు భారత రాజ్యాంగం పుస్తకం రసినారట సామాన్య జనాలకొసం కొన్ని కాపీలు తిసుకుంటాను ఒక్కొ బుక్ 150 రూ అట గరిబొన్ని ఎంత ఇవ్వమనవు అని అడిగితె నేను అన్న అక్కడ ఎన్ని బుక్స్ ఉంటే అన్ని తిసుకొ వరున్ కుమార్ గారి దగ్గర నాకు ఏమి ఇవ్వ వద్దు అన్నాను జనాలకు అర్ధమయ్యెలా ఉందా పెద్దొల్లకొసమెనా అన్నారు అది సాధరణ జనాలకొసమె నన్న ఈజిగా అర్ధం అవుతాది అని చెప్పినాను తీర చుస్తె అక్కడ 6 బుక్స్ మాత్రమె దొరికినాయి అంతకు ముందు రొజు ఎవరొ 100 బుక్స్ తిసుకెల్లినారు అని వరున్ గారు చెప్పినారు నెను నాదగ్గర ఉన్న 20 కాపిలు పంపడానికి నేను నాగారం లొ 25 కి మీ దూరం లొ ఉన్నాను అలా కుదరలెదుతన పాటల ద్వార ఎన్నొ ఉద్యమాళకూ స్పూర్తి నిచ్చిన గద్దర్ ప్రధానంగా తెలంగాణ ఉద్యమం లొ పొడుస్తున్న పొద్దుకింద నడుస్తున్న కాలామా పాట ద్వార మా భూమి సినిమాలొ ?బండెన బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లొ వస్తవు కొడకొ నైజాం సర్కరోడా అన్న పాటల్ ప్రజల గుండెల్లొ చిరకాలం ఉండి పొతాయి.ఎన్ని పాటలని గుర్తు చెసుకొ గలము.ఒక సంధర్భం లొ శ్రీశ్రీ అంటారు వంగపండు గద్దర్ నా తర్వాత నా బాణిని కొనసాగిస్తారని అది నిజంగానె జరిగింది కూడ అంతిమంగా పూలె అంబెద్కర్ రాజ్యాధికార సమితి ఆశయాలకు గద్దర్ ఆలొచనలు చాలవరకు సామ్యం ఉంది అందుకె ఆయనంటే మాకూ గౌరవమె .ఆయన ప్రజల గుండెల్లొ పాట ద్వార చిరకాలం ఉండి పొతారని మా ప్రగాడ నమ్మకం ఆయన కుటుంభాని మా సానుభూతి ఆయన పవిత్ర ఆత్మకు శాస్వత విశ్రాంతి కలగాలని కొరుకుంటున్నాను.

**నేరెళ్ళ కొటెశ్వరరావు సి డబ్లు సి తరపున, పూలే అంబెద్కర్ రాజ్యాధికార సమితి హైదరాబాద్**

## వాంకిడి మండల విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: బీసీ యువజన జిల్లా అధ్యక్షుడు ప్రణయ్



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 7 (ప్రజాపాలన, ప్రతినిధి) : విద్య రంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో పలు విద్యాసంస్థలు సందర్శించి, అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లు విడుదల చేయాలని, ప్రతి మండలానికి ఒక మోడల్ స్కూల్, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులంతో పాటు, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వాంకిడి మండలంలోని బెండరాలో ఉన్న డిగ్రీ కాలేజీకి రోడ్డు మంజూరు చేయాలని, జూనియర్ కళాశాలకు ప్రహరి నిర్మాణం చేయాలని, వివిధ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గడ్డల ప్రణయ్, దేవ్ రావు, సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లేని కుటుంబాలకు గృహలక్ష్మి అమలుచేయాలి


**దరఖాస్తు గడువును పొడిగించాలి:సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



బోనకల్, ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి: రేషన్ కార్డు లేని కుటుంబాలకు గృహలక్ష్మి అమలుచేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండల కేంద్రంలోని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఒకే ఇంటిలో నేటికి 10 మంది సభ్యులు ఉన్న కుటుంబాలు వందల సంఖ్యలో ఉన్నాయన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు కలగానే మిగిలిపోయిందని, గృహలక్ష్మి పథకం కూడా అదేమాదిరిగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ రెండుసార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి నేటికి అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ఉద్యమంలో యువత కీలకభూమిక పోషించారని పేర్కొన్నారు. తెలంగాణ వస్తే బ్రతుకులు మారుతాయన్న యువత నేడు నిరాశ, నిస్పృహతో జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో అప్పటి ఉద్యమకారులైన యువత నేడు అనర్హులుగా మిగిలిరన్నారు. గృహలక్ష్మి దరఖాస్తు చేసుకోవడానికి కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఉండడం అత్యంత బాధకరమన్నారు. ఈ మూడు రోజుల్లో కులం, ఆదాయం, ఇతరత్ర పత్రాలను సమకూర్చుకోవడం అసాధ్యమైన విషయమని, ఇప్పటికైనా ఈ నెల 30 వరకు గడువును పొడిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, మండల కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, సిపిఐ మండల నాయకులు సాధనపల్లి ఆమర్నాధ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిసి మండల్ డే కార్యక్రమం

**జెడ్పిటిసి అరిగేలా నాగేశ్వర్ రావు**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 7 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బీసీ మండల్ డే ను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ లు బీసీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శశికళ, ఎంపీ ఓ ప్రసాద్, అప్ప పెల్లి సర్పంచ్ బాబురావు, బూరుగుడా మాజీ సర్పంచ్ సత్యనారాయణ, రాము గౌడ్, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ను విజయవంతం చేయాలి: జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి




మంచిర్యాల ( నిర్మల్ ), ఆగష్టు 07, ప్రజాపాలన: మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ను విజయవంతం చేయాలని జిల్లా పాలన అధికారి వరుణ్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బోధకాల వ్యాధిని నిర్మూలించడానికి జిల్లాలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. వయస్సును ఎత్తును బట్టి మూడు రకాలైన డి ఈ.సి ఐవర్ మెక్టిన్ ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 10 ,11, 12 తేదీలలో బూత్ ఆక్టివిటీ, 13 నుంచి 22 తేదీ వరకు ఇంటింటికి సందర్శన, 23, 24 వ తేదీలలో మాఫ్ ఆప్ రౌండ్లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనరాజు కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ రాజా రమేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్ బో, రేడియంట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి: ఐక్య విద్యార్థి సంఘాలు



మంచిర్యాల టౌన్, ఆగష్టు 07, ప్రజాపాలన: నస్పూర్ పట్టణంలోని రెయిన్ బో, రేడియంట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేసి సీజ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. సోమవారం జిల్లా డీఈవో కార్యాలయంలో సెక్టరల్ ఆఫీసర్ కమ్మ చౌదరి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు లేకుండా నిర్వహిస్తున్న రెయిన్ బో, రేడియంట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పాఠశాలలు జీవో ఎంఎస్ నెంబర్ వన్ ప్రకారం కాకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయి అని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి: డి.ఆర్.ఓ. రాజేశ్వర్



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 7 (ప్రజాపాలన, ప్రతినిధి) : ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని డి. ఆర్. ఓ. రాజేశ్వర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో ఆసిఫాబాద్ ఆర్డిఓ సురేష్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సునార్కర్ శ్రీనివాస్, సిర్పూర్ మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఆత్రం పగ్గు బాయ్ తమకు సొంత ఇంటి స్థలం ఉందని, ఇల్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తుఅందజేశారు. ఆసిఫాబాద్ మండలం మోతిగూడ గ్రామానికి చెందిన దుర్గం రజిత తాను 12 తరగతి వరకు చదువుకున్నానని, కిరాయి ఇంట్లో ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, తనకు అంగన్వాడీ టీచర్గా అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ యు మండలం పాములవాడ గ్రామానికి చెందిన ఆత్రం చందన్ షావ్ తనకు దివ్యాంగుడిగా సర్టిఫికెట్ ఉందని పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ నిర్మాణాలకు నాలుగు రోజులే గడువు ఇవ్వటం సమంజసం కాదు

**మండల కాంగ్రెస్ నాయకులు కందుల పాపారావు**



బోనకల్ ,ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి: ప్రభుత్వం నూతన గృహాల కోసం దరఖాస్తు చేసుకోమనడం దానికి 10వ తారీకు చివరి తేదీ అనడం సమంజసం కాదని మండల కాంగ్రెస్ నాయకులు కందుల పాపారావు ప్రభుత్వంపై మండిపడ్డారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుంచి నూతన రేషన్ కార్డులు మంజూరి చేయకుండా ఎంతోమంది అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు చెందిన వారు రేషన్ కార్డు లేకపోవడంతో నూతన గృహాలకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల నుండి రేషన్ కార్డులు మంజూరి చేయకుండా కావాలనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను మోసం చేస్తున్నదని, కనీసం ఈ ప్రభుత్వానికి పేదలపై జాలి లేదని, ఇప్పటివరకు యాదవులకు గొర్రెల పేరుతో, దళితులకు దళిత బంధు పేరుతో, బీసీలకు బీసీ బందు పేరుతో, మైనారిటీలకు మైనారిటీల బంధువు పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారన్నారు. కనీసం 9 1/2 సంవత్సరాలకు ఇచ్చే ఇంటి నిర్మాణాల కైనా నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి ఇంటి నిర్మాణ ఆన్లైన్ తేదీని పొడిగించాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా పోరాటం చేస్తుందని తెలియజేశారు.

## సీజనల్ వ్యాధులు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి



ఎర్రుపాలెం ఆగస్టు 7 (ప్రజాపాలన ప్రతినిధి) సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బనిగులపాడు పీహెచ్సీ డాక్టర్ వీరబాబు తెలిపారు మండల పరిధిలోని బనిగండ్లపాడు పీహెచ్సీలో సోమవారం ఆరోగ్యంపై ప్రజలకు డాక్టరు అవగాహన కలిగించారు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవి టైఫాయిడ్ ,మలేరియా డెంగు ,వంటి సీజనల్ వ్యాధులు నిర్మూలనకు ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు. ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలని క్లోరినేషన్ చేసిన రక్షణ నీటిని తాగాలని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఆహార పదార్థాలపై ఎప్పుడు మూతలు ఉంచాలి. దుమ్మిదులి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, నీటిని ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భోజనానికి ముందు మలమూత్రం విసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవాలి, దోమల పెరిగేందుకు అనువుగా ఉండే నీటి నిల్వలను నిర్మూలించాలి ,తాగి పారేసిన కొబ్బరిబోండాలను ముక్కలుగా చేసి చెత్తకుండీలో వేయాలి,ఓవర్ హెడ్ ట్యాంకులు నీటి నిల్వ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చేసుకోవాలన్నారు. వ్యర్థాలు,చెత్త ,చెట్లు కొమ్మలను, కాలువల్లో , పూల కుండీల తొట్టిలోనూ, నీటిని తొట్టిలో నీటిని వారనికోసారి మార్చాల్సి ఉంటుందని అన్నారు. ఇంట్లోకి దోమలు రాకుండా ఉండాలంటే కిటికీలకు జాలీలు , దోమల తెరలు వాడాలన్నారు వారంలో మంగళ, శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు .ఇవి కాకుండా కొన్ని చేయకుండా పనులు కూడా చేయకూడదని అవి కలుషిత నీటిని తాగకూడదని, ఇంటి అవసరాలకు, స్నానాలకూడా కలుషిత నీటిని వినియోగం వద్దని, మురుగుచేతులతో ఆహారం, నీరు తీసుకోకూడదని, ఈగల వాలిన స్వీట్లు పండ్లు తీసుకోరాదు. బావులు, చెరువులు, కాలువలు, బోర్లు ఇంటి పరిసరాలలో మలమూత్ర విసర్జనలు చేయరాదని సూచించారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన లింగాల, కొండబాల

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న పల్లెలు**



బోనకల్, ఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామం లో సీసీ రోడ్లకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతీ గ్రామపంచాయితీకి ఇస్తున్న 10 లక్షలు ఎస్డిఎఫ్ ఫండ్ లో బాగంగా సోమవారం చొప్పకట్లపాలెం లో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు, రాష్ట్ర విత్తన అభివృద్ది సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సీఎం ఐన తర్వాత పల్లెలు అభివ్రుద్ది పదంలో దూసుకుపోతున్నాయని, సీసీ రోడ్ లు ఎక్కువ శాతం పూర్తి అయ్యాయని, 70 యేళ్ళ పాలనలో గ్రామాలు వాటి అభివృద్ధి తెలంగాణా ఏర్పడిన తర్వాత ఎలా ఉందో ఒక్క సారి ఆలోచన చెయాలని, ఇంత చక్కటి పాలన అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిర్ ని మూడో సారి ముఖ్యమంత్రిని చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మండల రైతు బంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, మండల నాయకులు కొనకంచి నాగరాజు, వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలుకానగర్ షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో గద్దర్ కు ఘన నివాళులు



మేడిపల్లి, ఆగస్టు 7 (ప్రజాపాలన ప్రతినిధి)ప్రజా గాయకుడు, ఉద్యమకారుడు తెలంగాణ ఉద్యమంలో తన పాట, ఆట తోటి తెలంగాణ ప్రజలలో ఉత్సాహపరచి తెలంగాణ ఆవిర్భావంలో ప్రముఖ పాత్ర వహించి దళిత జాతి పాట రూపంలో మలిచి పాలకులకు చేరే విధంగా చేసి గుండె సంబంధిత వ్యాధితో అపోలో హాస్పిటల్ లో తుది శ్వాస విడిచినటువంటి గుమ్మడి విటల్ అలియాస్ గద్దర్ అన్న భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ కూడా ఆయన పాట సూర్య, చంద్రుడు ఉన్నంతవరకు మరణం లేదని సోమవారం చిలుకా నగర్ షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొంద్ర రాములు, ప్రధాన కార్యదర్శి పల్నాటి డేవిడ్, సంఘం ప్రతినిధులు రామంచర్ల బలరాం, నీరుడు అంజన్ కుమార్, అల్లిబిల్లి మహేందర్ , పొడిశెట్టి కృష్ణ, పార్నంది నర్సింగ్ రావు, మారపాక సాయిలు, వద్దూరి రామచందర్, మాస శేఖర్, డాక్టర్ అశోక్, మారపాక నాగయ్య, పల్నాటి కిష్టయ్య, చంద్రయ్య, మొగిలిపాక రామచందర్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ని సన్మానించిన వైస్ ఎంపీపీ



శంకరపట్నం ఆగస్టు 07 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం నూతన తహశీల్దార్ ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన సరికొమ్ముల సమ్మయ్యను సోమవారం శంకరపట్నం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పులికోట రమేష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆప్షన్ సభ్యుడు పులికోట మహేందర్, దళిత సంఘాల నాయకులు చిత్తారి ఆబిద్నగు, నూనిగంటి అభి, పులికోట విద్యానందం, నూనిగంటి రాజు, సోమిరెడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభల జిల్లా కార్యదర్శిగా నూనె కనకరాజు




శంకరపట్నం ఆగస్టు 07 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన నూనె కనకరాజును ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు సోమవారం జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం తెలియజేశారు. ముదిరాజుల యొక్క సమస్యలపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్, మానకొండూరు నియోజకవర్గం యూత్ ఇంచార్జ్ గూళ్ల రాజు, మండలాధ్యక్షుడు పోలవేణి బిక్షపతికి, కనకరాజు ధన్యవాదాలు తెలియజేశారు.

## అర్హులైన వారు గృహలక్ష్మి పథకం దరఖాస్తులు చేసుకోగలరు: మండల తాసిల్దార్ పున్నమ్ చందర్



బోనకల్ ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణా ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు లేని లబ్దిదారులకు సొంత ఇంటి నిర్మాణం కొరకు దరఖాస్తులు సోమవారం నుండి తేది : 10.08.2023 వరకు తీ న ు కొ ా న ు ట క ు నిర్ణయించెనైనదనీ మండల తాసిల్దార్ పున్నమ్ చందర్ తెలియజేశారు. కావున మండల ప్రజలకు ఏమనగా సొంత నివాస స్థలం కలిగి ఆర్ సి సి ఇల్లు లేని వారు నిర్ణీత నమూనాలో వారి కుటుంబ సభ్యుల అధార్ జిరాక్సు, రేషన్ కార్డు జిరాక్సు, ఇంటి స్థల డాక్యుమెంట్ జత చేసి తేది : 10.08.2023 లోపు అట్టి దరఖాస్తులను తహశీల్దార్ కార్యాలయము లేక మండల పరిషత్ కార్యాలయము నందు అర్జీ సమర్పించుకోగలరనీ వారు కోరారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 08త, ఆగష్టు 2023

## నాల్గవ పారిశ్రామిక విప్లవంలో కీలకం "నూతన జాతీయ విద్యా విధానం"-2020

విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ విద్యా విధానం-2020ని జూలై 2020లో ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించింది. ఇరవై ఒకటవ శతాబ్దంలో ప్రపంచ డిమాండ్‌లకు అనుగుణంగా భారతదేశ విద్యా వ్యవస్థను ఆధునీకరించడం ఈ విధానం ఏకైక ఉద్దేశ్యం. ఈ పాలసీ ప్రాథమిక విద్యా వ్యవస్థ నుండి ఉన్నత విద్య వరకు అలాగే పట్టణ మరియు గ్రామీణ భారతదేశం రెండింటికీ వృత్తిపరమైన శిక్షణ కోసం సమగ్ర నిర్మాణాన్ని కలిగి ఉంది. 2014లో ఊహించిన మార్పుల మధ్య, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశ విద్యావ్యవస్థను 21వ శతాబ్దపు ప్రపంచ విజ్ఞాన శక్తిగా మార్చడానికి ఒక విజన్‌ని నిర్దేశించారు. 260 మిలియన్ల మంది పాఠశాలకు వెళ్లే పిల్లలు, 40 మిలియన్లకు పైగా విద్యార్థులు ఉన్నత విద్యలో ఉన్నారు, భారతదేశ విద్యా వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద విద్యావ్యవస్థలో ఒకటి. ప్రజలతో సహా, వాటాదారులతో విస్తృతమైన చర్చల తర్వాత, 34 సంవత్సరాల విరామం తర్వాత జాతీయ విద్యా విధానం జూలై 29, 2020 న ప్రారంభించబడింది. రెండవ పారిశ్రామిక విప్లవంలో బ్రిటన్ ప్రపంచానికి నాయకత్వం వహించగా, మూడవది యు.ఎస్. నేడు, భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా బ్రిటన్‌ను అధిగమిస్తున్నందున, నేడు భారత్ మరోసారి విజ్ఞానానికి కేంద్రంగా మారి, ప్రపంచాన్ని నాల్గవ పారిశ్రామిక విప్లవంలోకి నడిపించే సమయం ఆసన్నమైంది. జాతీయ విద్యా విధానం జూలై 29తో మూడవ వార్షికోత్సవాన్ని చేరుకున్న తరుణంలో రెండు రోజుల అఖిల భారతీయ శిక్షా సమాగం - విద్యపై 'మహా కుంభ్'తో కూడా ఇటీవల జరుపుకున్నాం.ఈ మూడు సంవత్సరాల జాతీయ విద్యా విధానం-2020 పలు గణనీయమైన విజయాలను సాధించింది. భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా, బాల్య సంరక్షణ, విద్య అనేది అధికారిక పాఠశాల విద్యా విధానంలో ఏకీకృతం చేయబడి, పిల్లల సంచిత మెదడు అభివృద్ధిలో 80% కంటే ఎక్కువ ఎనిమిది సంవత్సరాల కంటే ముందే జరుగుతుందనే సాక్ష్యాన్ని గుర్తిస్తూ, అదనంగా, 3-8 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అందించే ఫౌండేషన్ స్టేజ్ కోసం మొదటి జాతీయ పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్ అభివృద్ధిలో ఆట-ఆధారిత బోధనాశాస్త్రం ప్రాధాన్యత ఇవ్వబడింది. ఈ ఫ్రేమ్‌వర్క్ సంభాషణలు, కథలు, సంగీతం, కళలు, చేతిపనులు, ఆటలు, ప్రకృతి క్షేత్ర పర్యటనలు మరియు మెటీరియల్‌లు బొమ్మలతో ఇంటరాక్టివ్ ప్లే వంటి విభిన్న కార్యకలాపాలను కలిగి ఉంటుంది. జాతీయ విద్యా విధానం కింద బహుభాషా విద్య యొక్క దృక్పథాన్ని ప్రోత్సహిస్తూ కనీసం 22 భారతీయ భాషలలో అభివృద్ధి చేస్తున్నారు. సమానమైన డిమాండ్‌కు తగిన ప్రాప్యతను నిర్ధారిస్తూ పి.యం. ఈ- విద్య ద్వారా పాఠ్యపుస్తకాల డిజిటల్ వెర్షన్‌లు అందుబాటులోకి వచ్చాయి. జాతీయ విద్యా విధానం యొక్క నిజమైన స్ఫూర్తిని సూచించే రైజింగ్ ఇండియా కోసం పి.యం. శ్రీ పాఠశాలలు కూడా దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయబడుతున్నాయి. జాతీయ విద్యా విధానం సాధారణ విద్యతో దాని ఏకీకరణ మరియు ప్రధాన స్రవంతి ద్వారా వృత్తి విద్యపై ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చింది. పాఠశాల స్థాయిలో నైపుణ్యం కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు సమగ్ర శిక్షా మరియు స్కిల్ ఇండియా మిషన్ ద్వారా రూపొందిస్తున్నారు. అలాగే జాతీయ విద్యా విధానంలో ఒక ప్రత్యేకమైన నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ ప్రవేశపెట్టబడి, ఇది అధికారిక, అనధికారిక అభ్యాసం, పాఠశాల, ఉన్నత మరియు నైపుణ్య విద్య మరియు శిక్షణకు క్రెడిట్ ఇస్తుంది. ఇది వివిధ స్థాయిలలో బహుళ ప్రవేశాలు మరియు నిష్క్రమణలను అనుమతిస్తుంది, విద్యార్థులు వారి జీవితంలో ఎప్పుడైనా ఉన్నత విద్యావ్యవస్థలో తిరిగి ప్రవేశించడానికి అనుమతిస్తుంది. గుర్తింపు కోసం విద్యార్థి యొక్క అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్‌లో క్రెడిట్‌లు పేరుకుపోతాయి. జాతీయ విద్యా విధానం సాంకేతికత విద్యార్థులను ఆన్‌లైన్‌లో డిగ్రీ ప్రోగ్రామ్‌లను కొనసాగించడానికి వీలు కల్పిస్తోంది, అభ్యాసకులకు అధిక సౌలభ్యాన్ని అందిస్తూ, నాణ్యమైన విద్యకు అందుబాటుని మెరుగుపరుస్తుంది, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో నుండి కూడా ఇప్పుడు "స్వయం" పోర్టల్‌లో ఆన్‌లైన్ కోర్సుల ద్వారా కూడా క్రెడిట్‌లను పొందవచ్చు. త్వరలో, భారతదేశంలో ఒక డిజిటల్ విశ్వవిద్యాలయం త్వరలోనే ఏర్పాటు చేయబడుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం తెలిపింది, దీని ద్వారా దేశంలో అందరికి ఉచిత ఆన్ లైన్ విద్యను అందిచాలని కృషి చేస్తోంది. విద్యార్థులు, అభ్యాసకులు నేర్చుకొనే ప్రక్రియలో భాషా అవరోధాలను అధిగమించడానికి, అనేక ఉన్నత విద్యా సంస్థలు ఇప్పుడు అనేక భారతీయ భాషలలో సాంకేతిక కార్యక్రమాలను అందిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అనువాద సాధనాలు వివిధ భారతీయ భాషల్లోకి పాఠ్యపుస్తకాల అనువాదాన్ని సులభతరం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తం విద్యను అంతర్జాతీయీకరించే రంగంలో, భారతదేశ సంస్థలు విదేశాలలో క్యాంపస్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. ఐఐటి మద్రాస్ జాంజిబార్-టాంజానియాలో దాని ప్రణాళికాబద్ధమైన క్యాంపస్‌తో ప్రపంచవ్యాప్తం అవుతుండగా, యుఎఇలో ఐఐటి ఢిల్లీని ఏర్పాటు చేయడానికి ఎంఒయు కూడా ఈ నెల ప్రారంభంలో ప్రధానమంత్రి సమక్షంలో సంతకం చేయబడింది. ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాలు గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో క్యాంపస్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. ప్రపంచ పౌరులను తయారు చేయాలనే దృక్పథంతో భారతదేశ విజ్ఞాన వ్యవస్థలలో పాతుకుపోవడాన్ని నొక్కి చెప్పడం ద్వారా, ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా జ్ఞాన-ఆధారిత సమాజాన్ని సృష్టించడానికి, ఓ రకంగా పేద మరియు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు నేడు నూతన జాతీయ విద్యా విధానం-2020 మార్గదర్శక తత్వశాస్త్రంగా ఉంటుందని చెప్పవచ్చు. విద్యా ప్రపంచాన్ని మార్చడం ద్వారా ఏమి చేయవచ్చో నేడు నూతన జాతీయ విద్యా విధానం మనకు ఒక సంగ్రహావలోకనం ఇచ్చింది. దేశం మానవ వనరుల నాణ్యతను పెంపొందించడం నుండి ఆర్థిక ఉత్పత్తి వరకు మరియు 21వ శతాబ్దపు సవాళ్లను నూతన నైపుణ్యాలతో పరిష్కరించగల సామర్థ్యంతో, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించే లక్ష్యంతో రూపొందించబడింది, ఈ ప్రగతిశీల, ప్రతిష్టాత్మకమైన విధానం దేశ యువతకు వృద్ధి అవకాశాలను నిర్ధారిస్తున్నప్పటికీ, ఆశించిన ఫలితాన్ని పూర్తిగా సాధించడానికి మరికొన్ని సంవత్సరాలు పడుతుంది, ఆ దిశగా మారాలంటే కొన్ని కాలానుగుణంగా సవరణలు కూడా అవసరం!.

**-డాక్టర్ కందగట్ల శ్రవణ్ కుమార్**
**8639374879**

# దళితుల గుండెచప్పుడు గద్దర్

గద్దర్ గుండెకు గుండు తగిలిందన్న రాత్రి మనస్సు ఎంతో ఆందోళనకు గురయ్యింది. గద్దర్ అంటే ఒక సామాజిక సాంస్కృతిక శక్తి, మహోజ్వల విప్లవ శక్తి, తన పాటనే తూటా చేసి ఒక అర్ధ శతాబ్ది ఈ సమాజాన్ని తన వైపు తిప్పు కొన్న సాంస్కృతిక యోధుడు. ఈయన గుండెల్లో ఎవరు బుల్లెట్స్ దించారు? తప్పక ఇది అగ్రకుల ప్రభుత్వం చేసిన పనే. ఇటీవల గద్దర్ ప్రజాసమస్యలపైన తానే స్వయంగా రోడ్డుకు వస్తున్నారు. ముఖ్యంగా ఎన్‌కౌంటర్స్ శవాలను తమ తల్లిదండ్రులకు అప్పచెప్పాలనేది ఆయన ప్రధానమైన డిమాండ్, ఇది పోలీసులకు అసలు కొరుకుడు పడటంలేదు. ఆ మధ్యలో నల్గొండ ఎస్.పి హెచ్చరించాడు కూడా. ఒక సాంస్కృతిక యోధుడు క్రియాశీలక ప్రజా ఉద్యమాల్లోకి చొచ్చుకురావడం. ప్రభుత్వానికి మింగుడు పడని విషయం. అందులో ఆయన ఇటీవల తెలంగాణా హక్కుల పోరాటానికి కూడా పిలుపు నిచ్చారు. గద్దర్ పాటేకాదు, ఆయన మాట కూడా ఉద్యమరూపం ధరిస్తూవుంది. ఆ మధ్యలో ఆయన అసెంబ్లీలోకి చొచ్చుకుపోయి సంచలనాన్ని సృష్టించారు. ఆయన ఏ రంగంలోనైనా కాలు పెడితే అది శక్తి వంతం అవుతుంది. ఎ.పి.పి.యల్.సి. నామమాత్రంగా చేస్తున్న పనిని ఆయన ఎంతో శక్తి వంతంగా నల్గొండ ఎన్‌కౌంటర్ ఇన్సిడెంట్ తరువాత తీసుకొచ్చారు. ఒక నాడు తాను నమ్ముకొన్న పార్టీ తనను నిషేధించినా. తనను అవమానపరచినా, ఆయన చిత్తశుద్ధితో క్షమాపణ చెప్పి అదే పార్టీలో కొనసాగడమేగాకుండా, ఒక ఉద్యమకారుడిగా, ఆందోళన కర్తగా మలుపు తీసుకొన్నాడు. ఒక విప్లవ పార్టీకి అనుబంధంగా సాంస్కృతిక యోధుడుగా ఉండటం చాల కష్టమైన పని. ఒక ప్రక్క పార్టీ తన సిద్ధాంతాల కనుగుణంగా తన కార్యక్రమాలు చేసుకొంటు పోతోంది. ఆ చర్యలకు వెంటనే ప్రభుత్వం రివేంజ్ తీసుకోవాలనుకొంటుంది. అందుబాటులో రక్షణ లేకుండా వుంటే వారి మీద ఈ ప్రతిచర్య జరిగిపోతుంది. రామనాథం విషయంలో ఇలానే జరిగింది. ఎ.పి.సి.యల్.సి మేము పీపుల్స్ వార్‌కు అనుబంధంకాదని ప్రకటించుకొన్నా ఈ పరిస్థితి తప్పడంలేదు. మరి స్వయానపార్టీకి అనుబంధ సంస్థ జననాట్యమండలి మీద ప్రభుత్వానికుండే వ్యతిరేకతను గూర్చి వేరుగా చెప్పనవసరంలేదు. అందులో గద్దర్ వంటి శక్తి వంతమైన కళాకారుని విషయంలో వేరే చెప్పనవసరంలేదు. ప్రభుత్వం ఎప్పుడు ఈయన గొంతు నొక్కుదామా అని చూస్తూవుంటుంది. దళిత ఉద్యమానికి పోలీసుగుళ్ళు నిరంతరం తగులుతూనే వున్నాయి. ముఖ్యంగా కారంచేడు ఉద్యమానికి మద్దతుగా 'ఎన్‌కౌంటర్' అనే పత్రిక సంపాదకుడు దశరథరామ్‌ను ఆనాడు వ్యాస్ నిర్దాక్షిణ్యంగా చంపిన విషయం మరచిపోకూడదు, కేవలం ప్రతికలలో వ్రాసినందుకే అలా చంపివేశారు. రసూల్ అనే పాత్రికేయుణ్ణి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్రాసినందుకు చంపివేశారు. పౌరహక్కుల ఉద్యమంలో భాగస్వాములైనందుకు డా॥ రామనాధాన్ని, నర్రా ప్రభాకర్ రెడ్డిని ఈ ప్రభుత్వాలు కాల్చిచంపాయి. ఇక్కడ మనం గమనించవలసిన అంశం ఏమిటంటే ప్రభుత్వ అణచివేతని, దోపిడిని హతం చేయడానికి ఒక పోలీసు బృందాన్ని ప్రభుత్వం రూపొందించారు. దాన్ని గ్రెహౌండ్స్ అంటారు. ఈ గ్రెహౌండ్స్ ఐ.జి.పి అరవింద రావు ఈయన గతంలో చుండూరు ఉద్యమం నడిచేటప్పుడు గుంటూరు రేంజి డి.ఐ.జి. అప్పుడు చుండూరు ఉద్యమాన్ని అణచాలని ప్రయత్నించారు. కాని ఇతని వల్ల కాలేదు. క్రూరత్వాన్ని ఆయుధంగా చేపట్టిన వాడెవణ్ణి ప్రతిభ వున్నవాడిగా పరిగణించలేము. ఏ ప్రభుత్వం వచ్చినా అరవిందరావును ఆ ప్రభుత్వం తమ ప్రత్యర్థుల మీద దాడికి, విప్లవ ప్రజాస్వామిక ఉద్యమాల మీద అణచివేతకు ఉపయోగించుకొంటున్నాయి. గద్దర్ పైన గ్రాహౌండ్స్ కాల్పులు జరిపాక జరిగిన బంద్‌ను విజయవంతం చేసి నేను వెంటనే హైదరాబాద్ వెళ్ళి గద్దర్‌ను ఇన్‌టెన్‌సివ్ కేర్‌లో చూశాను. ఆయనకు నమస్కరించాను. ఆయన బాగానేవున్నాను అని చెప్పారు. నిజంగా ఆయన్ని చూడడంతో గుండె తరుక్కుపోయింది. కళ్ళు అర్ద్రమైనాయి. ఒక సాంస్కృతిక యోధుడు, హృదయం కలిగిన మనిషి, మానవతాధీరుడు, విప్లవ స్రవంతిని మన కళ్ళముందే కాల్చి కుప్ప కూల్చడమా ఎంతో గుండెవున్నవాడు కాబట్టి, పోలీసు కాల్పులను తట్టుకొని బ్రతికాడు. పిరికి పందలైతే గుండు పేలేటపుడే గుండాగి చావరా! ఎంత ధైర్యవంతుడు కన్నుల్లో



కొంచెంకూడా దుఃఖంలేదు. ఆత్మస్థైర్యానికి పెట్టిన కోటగా కనిపించాడు. పునరుజ్జీవనం అంటే ఏంటో అనుకున్నాను.కళ్ళముందే బొమ్మ కట్టింది. ఆక్సిజన్, సెలైన్, మందులు మాకులు మాత్రమే గద్దర్‌ని బ్రతికించాయంటే నమ్మలేము. అతని మానసికశక్తి ఆయన్ని పునరుజ్జీవింపజేసింది. ఆయనికి వైద్యం చేస్తున్న ఒక డాక్టర్ గద్దర్ ఇంతకు ముందుకంటే ఆరోగ్యంగా బయటకు వస్తారు అన్నారు ఎంతో ఆనందం కలిగింది. బయట గద్దర్ భార్య విమలగారు కూర్చొనివున్నారు. 'అన్నా' అని ప్రేమగా పలకరించి, గద్దర్ కుమారుడు సూర్యంకి పరిచయం చేశారు. విమల గారితో గద్దర్‌పై జరిగిన దాడి వివరాలనడిగాను. అసలు గద్దర్ పేరు విఠల్, మెదక్ జిల్లా తుప్రాన్ గ్రామంలో పుట్టాడు. గాంధీ మరణించిన రోజునుకుంటా బర్త్ డే సరిగా తెలియడం లేదు. తండ్రి శేషయ్య, తల్లి లచ్చుమ్మ, సిరిమల్లె చెట్టుకింద లచ్చుమమ్మ లచ్చుమమ్మ. అనే పాటతో ఆమె దళితులందరికి తల్లిగా మారింది, గద్దర్ చిన్నప్పటినుండి కళాజీవి. ఆ చెయ్యి, ఆ కాలు, ఆ వేళ్ళు, ఆ కనుబొమ్మలు అన్ని ఆడుతూనే వుంటాయి. ఆయన నడకలో కూడా ఏదో ఒక లయ వుంటుంది. చిన్నప్పటి నుండి ఆయన అంబేడ్కర్ ఆలోనల్లో ప్రవహించాడు. 1975 నవంబర్‌లో విమలను వివాహం చేసుకొన్నారు. 1975 నుండి బ్యాంక్ ఉద్యోగం చేస్తు 1984లో పూర్తిగా ఉద్యోగాన్ని వదిలివేసి ప్రజాఉద్యమాల్లోకి వచ్చారు. 1976 ప్రాంతాలనుండి విప్లవోద్యమానికి ఆకర్షితుడై 1980లో జననాట్యమండలిని స్థాపించారు. 1976 నుండి 1997 వరకు సుమారు 20 ఏండ్ల ఆయన ఒక సాంస్కృతిక స్రవంతిగా సాగారు. పల్లెల్లో గుడిసె సూరుల్లో తగిలించి వున్న డప్పుకు ప్రాణంపోసి నడిరోడ్డ మీదకి తీసుకొచ్చి దళిత సాంస్కృతిక విప్లవ భావజాలానికి వారధికట్టాడు. కృతిమ రంగ స్థలాల నడుములు విరగగొట్టి, గోసి గొంగడి వున్న దళితుణ్ణి తుడుము నాదాల మధ్య రంగస్థలం ఎక్కించి, 'లేలారే' అనే గిరిజన 'బ్యాలే లను జనం గుండె చప్పుళ్ళుగా మంచి పాట మధ్యలో వ్యంగ్యోక్తితో కూడిన మాట, మాట మాటకి మధ్య ఒక వూనిక, నృత్యరూపకాలను మధ్యలో సమన్వయించి సామాజిక విప్లవ కళాస్రవంతిగా గద్దర్ వస్తున్నాడంటే ఆ నేల ఈనేటట్లు జనం ప్రవాహాలు ప్రవాహాలుగా కమ్ముకునేటట్లు కలసి నాట్యం చేసేటట్లుగా ఆయన ప్రజ్వలించాడు. కరుడు కట్టిన పోలీసులు కూడా ఆయన పాటకి ఆటకి గుండెకదిలి, ఆయన జననాట్య మండలి ప్రదర్శన చూడడం కోసం ఎగబడేవారు 'జననాట్యమండలి' అనే బ్యానర్ మీద ఆయన వందలాది కళాకారులను తీర్చిదిద్దాడు. అన్ని తరగతుల జనం పీడనకు సంబంధించిన పాటలను ఆయా జీవనశైలికి సంబంధించిన బాణీల్లో తీసుకువచ్చారు. గ్యాంగోళ్ళు, వడ్డెరోళ్ళు, పోలీసోళ్ళు ఒకరేమిటి జీవితం ఎక్కడుంటే, శ్రమ ఎక్కడుంటే అక్కడనుండి భావజాలాన్ని త్రవ్వి శ్రుతి చేసి పాట గట్టాడు గద్దర్. తెలుగునేలలో ఈ యుగం మనిషి ఎవరు అంటే 'గద్దర్' అనక తప్పని జీవితాన్ని, జీవనశైలిని ఆయన ప్రదర్శించారు. గద్దర్ సాంస్కృతిక ప్రదర్శనలలో తన వ్యక్తిత్వంలోని అనేక సూక్ష్మాంశాలు ప్రవేశపెట్టారు. ముఖ్యంగా నాజర్ లాగా ఆయన కళ్ళలో భావావేశం మరువరానిది. "నీపాటపాడుతున్నమో అన్నా గంగన, నీ ఆట ఆడుతున్నామో. అన్నా ఓ గంగనా" అన్న పాట గద్దర్ పాడుతున్నప్పుడు వీర రసావిష్కృతమైన ఆయన కళ్ళు ఒక్కసారి కరుణ మౌతాయి. ఆయన వెంటనే కరుణ రసాన్నుండి రౌద్రరసానికి సింహం దూకినట్లు దూకుతాడు. అప్పుడు గొంగళి విజయ పతాక వలే లేచిపడుతుంది. ఆయన బెబ్బులిలా పాలక వర్గాల మీద ఒక అరుపు అరిచినపుడు ఆకాశం ప్రతిధ్వనిస్తుందనిపిస్తుది. ప్రజల నాలుకల మీద నర్తించే పదాలను వేమన, నాజర్‌ల తర్వాత అంత బలంగా వీధుల్లోకి తెచ్చినవారు గద్దర్ అనక తప్పదు, ప్రకృతిని విప్లవంలో రంగరించటం గద్దర్‌కి వెన్నతో పెట్టిన విద్య, పోలీసు కాల్పులకి గురైన చెల్లిని గూర్చి వ్రాస్తు 'చెల్లలా నా చెల్లెలా, అడవి బతుకు కన్నుల్లో వెన్నెలా అంటూ ప్రకృతంతా గొల్లునేడ్చెను-చెల్లి నవ్వులు లేవాని, కొండనదులు పారవాయెను - అందదండలు ఏవాని' సూర్య, చంద్రుల్నే కాకుండా వెన్నెల్ని కళాత్మకంగా విప్లవంలోకి రంగరించాడు గద్దర్. ఆయన వుండేది హైద్రాబాద్ అయినా ఆయన గుండె కొండ కోనల్లో విహరించేది. చీకటిని చెండాడటానికి చీకటక్కవైనావు' అన్న గద్దర్ ఎంత గొప్ప కళాకారుడో అంత గొప్ప కవి కూడా. ఆయన మనసునందు నర్తిస్తూనే చిత్రాలు గీస్తాడు, "నెత్తంతా మాసింది రైకంతాసినిగింది, కొత్తది కొననీకు పైసాలు లేవాయె - అయ్యోకుంచి పేల్కలు గట్టించ్చుమమ్మో, లచ్చుమమ్మా నీ కాలంత ఆనింద లచ్చుమమ్మా" - అని లచ్చుమమ్మను మనముందు బొమ్మకట్టిం చడమేగాక, ఆమె జీవన చిత్రాన్ని కదలికలతో కూడా చూపిస్తారు గద్దర్. నిజానికి నక్సలైట్ వుద్యమం ఎన్ని చీలికలైనా దాని ఐక్యత చిత్రంగా గద్దర్ సమాజం ముందు ప్రదర్శితమై, సాయుధ పోరాట నినాదానికి ప్రాణం పోసి, జన సామాన్యం చేత ఆ సిద్ధాంతాన్ని అంగీకరింప చేస్తాడు. ఈ సందర్భంలో గద్దర్ సాంస్కృతిక ప్రదర్శనాశక్తిని మనముందుకు పరిశీలిస్తున్నామంటే కొన్ని సందర్భాల్లో సాయుధ దళాలకు భయపడని ప్రభుత్వాలు గద్దర్ ప్రదర్శనలకు భయపడ్డాయి. సాయుధ దళాలకు ప్రతీకగా పోలీసు దళాలు పెంచవచ్చును. సాంస్కృతిక దళానికి ప్రతిగా ప్రభుత్వం ఏమి చేయాలో వారికి అర్థం కాలేదు. వారి టీవీలు, రేడియోలు, గద్దర్ ప్రదర్శనల ముందు నిలబడలేక పోయాయి. ఆయన ప్రదర్శన ఎక్కడన్నా వుందంటే పోలీసులకు చాలా కంటక పరిస్థితి ఏర్పడేది. ప్రజలను అదుపు చేయలేరు. ప్రజా చైతన్యాన్ని అడ్డుకోలేరు. ప్రజల్లో సాయుధ విప్లవంపై పెరుగుతున్న భావ స్ఫూర్తిని సానుభూతిని అడ్డుకోలేని పరిస్థితి ఏర్పడింది. గద్దర్ కొరకరాని కొయ్యగా ప్రభుత్వానికి తయారయ్యారు. కారంచేడు సంఘటన తరువాత గద్దర్ వాయిస్ దళిత ఉద్యమానికి కూడా ఊపిరినిచ్చింది. కారంచేడు సంఘటనను ఆధారం చేసుకొని 'దళితపులులమ్మ' పాటను ఆయన 1985 సెప్టెంబర్ 1న ఛలో చీరాల సభా వేదిక మీద పాడారు. నిజానికి దళిత ఉద్యమానికి ఈ పాట ప్రాణం పోసింది. కారంచేడు దళితులు పిరికిపందలు కారని వారు కమ్మ భూస్వాములతో పోరాడి చనిపోయారనే సత్యాన్ని ఈ పాటలో సజీవంగా ముందుకు తీసుకొచ్చారు.

దళిత పులులమ్మ
కారం చేడు భూస్వాములతోటి
కలబడి నిలబడి పోరుచేసినా ॥దళిత॥

దళితులను పులులుగా వర్ణించి దళిత పులులు పల్లెల్లో సాయుధులైన భూస్వాములను ఎలా ఎదుర్కొంటున్నారో ఈ పాటలో ఆయన కళ్ళకు కట్టినట్లు వర్ణించాడు.

"కారంచేడులో కలదొక పల్లె
పల్లె పేరు రా మాదిగపల్లె"

అంటే కారంచేడు కథను పల్లె పల్లెకు గుండె గుండెకు వినిపించాడు. దళిత ఉద్యమం సాయుధ వుద్యమం కావాలని గద్దర్ ఆశించేవాడు. అందుకే దళిత ప్రజాస్వామిక ఉద్యమాన్ని నాయకత్వాన్ని ఆయన ఎద్దేవా చేసేవాడు. ఆ సందర్భంలో ఆయనొక ప్రజాస్వామిక శక్తి అని గద్దర్ మరచేవాడు. కొద్దిపాటి ఈ అవగాహన లోపాలున్నా మొత్తంగా గద్దర్ సాంస్కృతిక శక్తి వల్ల అటు విప్లవోద్యమ భావజాలం ప్రజల్లో బలం వెళ్ళింది. ఇటు దళిత వుద్యమం కూడా అంతే బలపడింది. గద్దర్ ఆచరణలో సామాజిక తాత్వికుడుగా దళిత తత్వాలు పాడతాడు. గద్దర్ నీకిష్టమైన పాటేదంటే "ఏలరో ఈ మాదిగ బతుకు" అంటాడు. నిజానికి ఈ పాటలో ఈ దళిత కులాల జాతీయతను ఎలుగెత్తి చాటాడు గద్దర్.

"యాలరో యీ మాదిగ బతుకు -
మొత్తుకుంటే దొరకుదురా మెతుకు
బంగారు పంటలిచ్చె - భరత గడ్డమనది
గంగమ్మ ప్రవహించే - పుణ్యభూమి మనది
గంగ యమున బ్రహ్మపుత్ర కృష్ణ పెన్న కావేరి
ఎన్నెన్నో జీవనదులు - ప్రవహించే జీవగడ్డ
మాల మాదిగలకే - మంచినీల్లు కరువాయే॥

అని గద్దర్ సామాజిక తత్వాన్ని, సామాజిక సమస్యని దళిత జాతీయ దృక్పథంలో అనేక పాటల్లో విశ్లేషిస్తాడు. దళిత ఉద్యమంలో పాటలుపాడే దళాలన్ని అవి ఏ పేరుతో వున్నా గద్దర్, మాష్టార్జీ ప్రభావంలోనే పాటలు పాడుతూ వచ్చాడు. అందుకే దళిత వుద్యమం మీద గద్దర్ ప్రభావం సాంస్కృతికంగా బలంగా వుందనక తప్పదు. ఈ విధంగా సమకాలీనమైన రెండు ప్రధాన ఉద్యమాలపై బలమైన ప్రభావాన్ని నెరవగలిగిన గద్దర్‌ను చూస్తే ప్రభుత్వానికి గుండెదడ వుండడం సహజం. ప్రధాన వుద్యమ స్రవంతులకు ప్రేరణశక్తిగా, రణశక్తిగా ఉండడమేకాక గద్దర్ సమకాలీన సమస్యల మీద స్పందించడంలో కూడా ముందుంటారు. ధరల పెరుగుదల విషయంలో, సారాయి వ్యతిరేక పోరాటంలో స్త్రీలతో కలసి నడవడంలో గద్దర్ ఎంతో ప్రతిభావంతంగా పనిచేసారు.

"గాసు నూనేకోసమేమో - కోసంత లైనుగడితే
డబ్బాలు సప్పుడు చేసి దర్వాజ మూసుకునే
ఖాళీ డబ్బాతోని - గడపలో అడుగు పెడితే
నీ బుడ్డి దీప మారిపోయే- నాగులో నాగన్న
నీ గుడిసంత చీకటాయే - నాగులో నాగన్న"

ఈ పాట మధ్య తరగతి జీవులను కూడా కదిలించింది. గద్దర్ ఇలా అన్ని సమస్యల ఎడల ప్రతిస్పందించి రోడ్డుకు రావడం నిరంతరం ప్రజలను ఉద్యమాలవైపు పురికొలపడం, ఉద్యమీకరించడం ప్రభుత్వానికి పెద్ద సమస్యగా మారింది. ఆయన నడకను, ఊపును, సాంస్కృతిక శక్తిని గొంతును నొక్కాలనే అనేక ప్రయత్నాలు ప్రభుత్వం ప్రత్యక్షంగా పరోక్షంగా చేసింది. ప్రభుత్వం వల్ల కాలేదు. ఈ మధ్యలో పార్టీకి ఆయనకి మధ్య జరిగిన రాజకీయ సాంస్కృతిక సంభాషణ బహిర్గతమైనది. గద్దర్ ఈ అంశాలను తట్టుకొని మరల ప్రజావుద్యమాల్లోకి చొచ్చుకొచ్చాడు. ఎన్‌కౌంటర్ పేరు పెట్టి చెట్లకు కట్టేసి పోలీస్ స్టేషన్లలో కొట్టి కాల్చిచంపుతున్నా నక్సలైట్‌ల శవాలను వారి తల్లిదండ్రులకు, బంధువులకు చూపించకుండా దిక్కు మొక్కు లేకుండా కాల్చి వేయడంపై గద్దర్ గుండె కదిలింది. ఆయన ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొన్నారు.

**మహాకవి డా॥ కత్తి పద్మారావు**
**సామాజిక ఉద్యమ నిర్మాత**
**9849741695**

# గద్దర్ అన్నకు ఘన నివాళులు



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: షాబాద్ మండల కేంద్రంలో గద్దర్ అన్న కు గణ నివాళులర్పించిన నాయకులు ప్రజా సమస్యలే పాటగా అనగారినా వర్గాల సమస్యలను పాటగా మలిచి జనంలో చైతన్యం తెచ్చే విధంగా తన గాత్రంతో ప్రజానాయకునిగా కవి,గాయకుడు, రచయిత,కమ్యూనిస్టుగా,కడు బీదల బతుకు పోరాటానికి బాటలు వేసిన మార్గదర్శి నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజల ఆలోచన విధానాలకు, వ్యాతిరేకంగా పరిపాలిస్తున్న పాలక ప్రభుత్వాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ, సూపరిపాలన అందించే దిశగా ప్రభుత్వానికి సలహాలు చేస్తూ, ప్రజలను చైతన్యపరిచే నాయకునిగా , ఎన్నో సందర్భాలలో జైలు జీవితం అనుభవించిన గద్దర్ అన్న, పోరాట దారులల్లో తుపాకీ తుటాలను సైతం లెక్క చేయకుండా తన ప్రాణాలను ప్రజాసేవలో అంకితం చేయడానికి వెనుకడని ఉక్కు మనిషిలా తుటాలు శరీరంలో ఉన్న భయపడని వీర యోధుడు. తెలంగాణ ఉద్యమంలో గోషి, గొంగడి, కర్ర తో తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించిన పోరాట యోధుడు జననాట్య మండలిలో విస్తృతంగా పర్యటించి దళిత, గిరిజనులు, అనుభవిస్తున్న కష్టనష్టాలను కళ్లకు కట్టినట్టు పాటల, నాటకాల రూపంలో జనంలోకి తీసుకెళ్లేవాడు, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ న్యాయం కోసం పోరాటం చేసేవాడు తాను ఏ న్యాయం కోసం అయితే పోరాటం చేసిండో ఆయన కళ నెరవేరకుండానే మిగిలిపోయిందని తెలంగాణ సమాజం నిన్ను ఎన్నడు మరువదు నీ అమరత్వాన్ని జీర్ణించుకోలేక పోతున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సుబ్రహ్మణ్యేశ్వర రవీందర్ తెలంగాణ ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోల్ నర్సింలు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ షాబాద్ మాజీ సర్పంచ్ వెంకట్ యాదవ్ మాజీ ఎంపిటిసి సత్యనారాయణ బిజెపి రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ రాము బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం బీఎస్పీ మండల సీనియర్ నాయకులు మున్నూరు శ్రీనివాస్ ఎంపిటిసి చెన్నయ్య మాజీ ఉపసర్పంచ్ జంగయ్య జంగయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమ్మరి శ్రీనివాస్ సత్తయ్య అస్మత్ పాషా మాజీ వైస్ ఎంపీపీ మంగలి కుమార్ ప్రవీణ్ రెడ్డి కుమార్ పాల్గొన్నారు

## వినాయకుడి గుడిలో అన్నదానం



మధిర ఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మెయిన్ రోడ్ లోని వినాయక గుడి వద్ద అన్నదాన కార్యక్రమంలో భాగంగా నాళ్ల భరణి ధర్మపత్ని ఉమామహేశ్వరి కుమారుడు శ్రీ హర్ష పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి దాతలు నాళ్ళ భరణి అనంతరం ఈ సందర్భంగా దాతలు నాళ్ళ భరణి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని అన్నదాతలను తెలిపారు అన్నదానం ఈ వినాయకుడి గుడిలో పేదలకి పేదలకు అన్నదానం చేయటం ఆ విఘ్నేశ్వరుడు దీవెనలు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించవలసినది గా కోరారు. ఈకార్యక్రమంలో పూజారి రవి శాస్త్రి, వలిశెట్టి శ్రీనివాసరావు, కోన జగదీష్, నాళ్ళ భరణి, ఉమామహేశ్వరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## తపాలా శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాల విక్రయం

### తపాల శాఖ ఇన్స్పెక్టర్ ఎంఏజుబేర్



మధిర ఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి ఆజాదీ కా అమృత్ మహోత్సవ్లో భాగంగా అన్ని తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాలను విక్రయించనున్నట్లు తపాలా శాఖ ఇన్స్పెక్టర్ ఏం ఏ జుబేర్ ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 25 విలువ కలిగిన 20 నుంచి 30 అంగులాలు కలిగిన జాతీయ జెండాను అన్ని తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఆగస్టు 12వ తేదీ వరకు www.epostoffice.gov.in వెబ్సైట్ ద్వారా కూడా ఆన్లైన్లో అమ్మకాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆన్లైన్లో కొనుగోలు చేసిన వినియోగదారులకు తపాలా బట్వాడ సిబ్బంది ద్వారా అందిస్తామని తెలియజేశారు. ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఏదైనా ప్రైవేటు ప్రభుత్వ సంస్థలు లేదా విద్యాలయాలు లేదా ప్రైవేటు ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఎక్కువ మొత్తంలో జెండాలు అవసరం ఉన్న వారు సంబంధిత తపాల శాఖ కార్యాలయాల్లో సంప్రదించవచ్చు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు.లి ఈ సందర్భంగా పోస్టల్ ఇన్స్పెక్టర్ మున్సిపల్ చైర్ పర్సన్ కొండూరు నరేందర్ కలిసి జాతీయ జెండాను అందజేశారు ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ కూడా కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ విజయ్ కుమార్, వెంకటేషం , పాల్గొనడం జరిగింది.

## పాలకుల పేర్లు చెప్పి అవినీతికి పాల్పడుతున్న వ్యక్తిపై చర్య తీసుకోవాలి

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ప్రభుత్వ పెద్దల పేర్లు చెప్పి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఫార్మా కంపెనీ యజమాని పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి వాసి సంజీవరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో తిరుపతి రెడ్డి అనే వ్యక్తి ఫార్మా కంపెనీ పేరుతో వందలాది ఎకరాల భూమిని దౌర్జన్యంగా లాక్కున్నారని ఆరోపించారు. ఇదేమిటని ప్రశ్నించిన వారితో తనకు సీఎం కేసీఆర్ అతని కుటుంబ సభ్యులంతా తనకు సన్నిహితులని చెప్పి భయాందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సదరు వ్యక్తి ఆగడాలపై సమగ్ర విచారణ జరిపించి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.




## బతుకు బాటను చూపిస్తున్న జన శిక్షణ సంస్థాన్

కొందుర్గు :మండల కేంద్రం జిఎంఆర్ పటేల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జనశిక్షన సంస్థాన్ మంత్రిత్వ శాఖ రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలోమహిళలకు వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాట్లాడుతూ జన శిక్షణ సంస్థాన్ స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్ ప్రెండ్షిప్ మంత్రిత్వ శాఖ రంగారెడ్డి జిల్లా వారికి కొందుర్గు ప్రజల తరఫున కొందుర్గు మండల నాయకుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పేద మధ్యతరగతి మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ దగ్గర నైపుణ్యం ఉండి కూడా డబ్బులు లేక ఎన్నో కష్టాలను పడుతూ జీవనాన్ని సాగిస్తుంటారు వారికి కొంచెం తోడ్పాటు అందిస్తే వారి నైపుణ్యాన్ని నిరూపించుకొని తమ జీవితాలను గొప్పగా మలుచుకోవడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు ఇలాంటివారిని దృష్టిలో పెట్టుకొని జన శిక్షణ సంస్థాన్ రంగారెడ్డి జిల్లా వారు మహిళలకు మూడున్నర నెలల పాటు కుట్లు అల్లికలు మగ్గం వర్క్ బ్యూటీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణ అందిస్తున్నారు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని జీవితాలను సంతోషమయం చేసుకోవాలని అన్నారు



## ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి: వైద్యాధికారి డా.శిల్పా మోహన్



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 7 (ప్రజాపాలన,ప్రతినిధి) : ప్రజలు ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ శిల్పా మోహన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నందీవ్ నగర్ యుపిఎస్ పాఠశాలలో ఆమె మాట్లాడుతూ మన జీవనశైలి విధానం ద్వారా బీపీ, షుగర్, లాంటి వ్యాధులు పెరుగుతున్నాయని అన్నారు. డాక్టర్ శిల్పా మోహన్ అధ్యక్షతనలో తమిళనాడు ఎంజీఆర్ యూనివర్సిటీ గాంధీ గ్రామ్ నందు పోస్ట్ గ్రాడ్యుయేషన్, డిప్లమా ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ ట్రైని బత్తుల లలిత నిర్వహించిన ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజల జీవనశైలి విధానం మారాలని ఫాస్ట్ ఫుడ్, నిలువ ఉంచిన పచ్చళ్ళు, వంటివి తినడం తగ్గించుకోవాలని, ప్రతిరోజు నడక, యోగా, లాంటివి చేయాలన్నారు. అనంతరం ఇంచార్జ్ అధికారి ఎండి రసీదు మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బందితో పాటు అంగన్వాడి, ఆశా వర్కర్లు, ఉచితంగా నిర్వహిస్తున్న 57రకాల వైద్య పరీక్షలను ఉపయోగించుకోవాలని అన్నారు. 30 సంల పైబడిన వారందరూ బీపీ, షుగర్, పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేషన్ ట్రైనీ బత్తుల లలిత, ఆశా వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

## సిర్పూర్(యు) మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఏర్పాటు చెయ్యాలి

### బీసీ యువజన జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్



ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు) ఆగస్టు 7 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని సిర్పూర్ (యు) మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సిర్పూర్(యు) మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన మారుమూల ప్రాంతాలైన సిర్పూర్ (యు), లింగాపూర్,మండలాల్లో విద్యా పరంగా చాలా వెనుకబడి ఉందని చాలా వరకు ప్రజలు దిగువ మధ్యతరగతి వారు ఉన్నారన్నారు. వారు ఇంటర్ తర్వాత ఉన్నత చదువులు చదవాలంటే ఆసిఫాబాద్, ఉట్నూర్,కు వెళ్లాల్సిందేనని, వారి ఆర్థిక పరిస్థితుల్లో ప్రైవేట్ లో చదువుకునే స్థాయి ఉండదని, కాబట్టి ప్రజా ప్రతినిధులు అధికారులు వెంటనే స్పందించి ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. అదే విధంగా మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా నాయకులు గడ్డల సాయి కిరణ్, ఆడే సాగర్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్‌ను నిలిపివేయాలి

### ఎన్ సి పి రాష్ట్ర నాయకులు జుమ్మిడి గోపాల్



మంచిర్యాల టౌన్, ఆగష్టు 07, ప్రజాపాలన: ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్ ను నిలిపివేయాలని నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జుమ్మిడి గోపాల్ అన్నారు. సోమవారం నేషనల్ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ జన సమితి పార్టీ ల ఆధ్వర్యంలో నస్పూర్ మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జుమ్మిడి గోపాల్, బచ్చలి ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ నస్పూర్ మండలంలోని సర్వే నెంబర్ 42 లో గల ప్రభుత్వ భూమిలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారు ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎగ్జిబిషన్ వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని ఎగ్జిబిషన్ కు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పలు ఆందోళనలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ సి జిల్లా అధ్యక్షుడు పూరెల్ల నితీష్ టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు రేగుంట క్రాంతి కుమార్ జె వి ఎస్ టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ బిసివిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నస్పూర్ అఖిల్ పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం చేయడంలో వెంటనే చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 7 (ప్రజాపాలన,ప్రతినిధి) : శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై బాధితుల నుండి వచ్చిన ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సిర్పూర్ (యు) మండలం పాములవాడకు చెందిన ఆత్రం చందన్ (వికలాంగుడు) ఎలక్ట్రికల్ వాహనం కొరకు దరఖాస్తు సమర్పించగా ఎస్పీ సానుకూలంగా స్పందించి త్వరలోనే పోలీస్ శాఖ నుండి ఎలక్ట్రికల్ వాహనం అందజేస్తామని తెలిపారు.

## సామల సదాశివ మాస్టార్ ఆశయాలను నెరవేర్చాలి

### పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 7 (ప్రజాపాలన,ప్రతినిధి) : సాహితీ వేత్త సామల సదాశివ్ మాస్టర్ ఆశయాలను నెరవేర్చాలని పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల ఆంజనేయులు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో సదాశివ మాస్టర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామల సదాశివ్ మాస్టర్ పద్మశాలి బిడ్డగా జన్మించడం మన అదృష్టం అన్నారు. ఆయన రాసిన రచనలు దేశస్థాయిలో గుర్తించబడ్డాయని అలాంటి మహనీయున్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని పద్మశాలి భవనంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుండా శంకర్, శ్రీకాంత్, శ్రీనివాస్, సంతోష్, సురేష్, సంజీవ్, మంగ, విజయ, పుష్పలత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి: ఎంపీపీ అరిగేల మల్లికార్జున్



ఆసిఫాబాద్ జిల్లా జులై 7 (ప్రజాపాలన, ప్రతినిధి) : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంపీపీ మల్లికార్జున్ తెలిపారు. ఆసిఫాబాద్ మండలంలోని రౌటసంకెపెల్లి పాఠశాలను సందర్శించి, అడ్డఘాట్ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి, హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య పోషకాహారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుకొనేలా చూడాలన్నారు. హరితహారం కార్యక్రమం లో భాగంగా నాటిన మొక్కలు బతికేలా బాధ్యత తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. ఈ సర్పచులు కిష్టయ్య, బూసి భీమేష్, ఎంపీవో ప్రసాద్, స్కూల్ టీచర్ హేమంత్ గ్రామ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో రూ 65 కోట్లతో చేనేత భవన్ నిర్మాణానికి కేటీఆర్ శంకుస్థాపన



మేడిపల్లి, ఆగస్టు 7 (ప్రజాపాలన ప్రతినిధి): జాతీయం చేనేత దినోత్సవం సందర్భంగాఉప్పల్ శిల్పారామంలో చేనేత భవనం (పర్మనెంట్ కన్వెన్షన్ సెంటర్ హాట్) కొరకు రూ 50 కోట్ల వ్యయంతో 2576 చదరపు గజాల విస్తీర్ణంలో మరియు మ్యూజియం కొరకు రూ 15 కోట్ల వ్యయంతో 500 చదరపు గజాలలో నిర్మాణం జరిగే పనులకు భూమి పూజ చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు, మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీ యల్. రమణ, గ్రేటల్ వరంగల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి,పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిలతో కలసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మంత్రివర్యులు కేటీఆర్ కు ఉప్పల్ రింగ్ రోడ్ నుండి వరంగల్ జాతీయ రహదారి మెయిన్ రోడ్డు కారిడార్ పనులను పూర్తి చేయాలని , ఉప్పల్ బాగాయత్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రెండు ఎకరాల స్థలం కేటాయించాలని, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కు రెండు ఎకరాల స్థలం కేటాయించాలని, వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేయగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ టెక్స్టైల్స్ అండ్ హ్యాండ్లూమ్స్ కమిషనర్, జాయింట్ డైరెక్టర్ యాదగిరి, రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఎన్. చౌహాన్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, ఉప్పల్ డీసీ శ్రీనివాస్, ఉప్పల్ ఎమ్మార్వో కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు శాంతి సాయి జన శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి, జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, లేతకుల రఘుపతి రెడ్డి, సాయి జన శేఖర్, బన్నల ప్రవీణ్ ముదిరాజ్, కటిపాల్లి రవీందర్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, సుడుగు మహేందర్ రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, డాక్టర్ బి వి చారీ, వల్లె నర్సింగరావు, ఎండి ముస్తాక్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచును నిలదీసిన నారపోగు దీప్తి..



తల్లాడ, ఆగస్టు 7 (ప్రజా పాలన న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గంలో పర్యటన భాగంగా పెనుబల్లి మండలం గణేష్ పాడు, సత్యనారాయణ పురం గ్రామాలను ఎస్సీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి నారపోగు దీప్తి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు ఏమి చేయలేదని గ్రామ ప్రజలు చెప్పగా సదరు సర్పంచ్ సత్యనారాయణకు ఆమె ఫోన్లో సమాచారం అడగగా నిర్లక్ష్యపు సమాధానం చెప్పిన సర్పంచ్ను ఆమె నిలదీశారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్, ప్రెసిడెంట్ కొలిక్కి పోగు ధర్మరాజు మండల అధ్యక్షులు తుంగ రామకృష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంటేకేశవ గౌడ్, గ్రామ ప్రజలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజాయుద్ధనౌక గద్దర్ ఆశయాలు కొనసాగించాలి

### అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ముల్కల్ల రాందాస్



లక్షెట్టిపేట, ఆగస్టు 7, ప్రజాపాలన: భూమి బుక్తి విముక్తి కోసం నిరంతరం పేద ప్రజల కోసం పోరాటం చేసిన గద్దర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ముల్కల్ల రాందాసు పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో ప్రజాయుద్ధనౌక ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు పీపుల్స్ వార్ పేద ప్రజల పక్షాన తన జీవితాన్ని పోరాటానికి అంకితం చేశారన్నారు. నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో ఉద్యమ ఉవ్వెత్తున లేసేలా ధూంధాలు నిర్వహించారన్నారు. ఆయన జీవితమంతా ప్రజల కోసమే అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆవునూరి లచ్చన్న, జిల్లా నాయకులు శని గారు లింగన్న, మాలెం చిన్నన్న, బిరుదుల ధర్మయ్య, గుత్తికొండ శ్రీధర్, వేముల ప్రేమ్సాగర్, హనుమాండ్ల శంకర్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఏరియా కార్యదర్శి దొడ్డ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ మృతి పట్ల సంతాపం తెలిపిన మధిర బార్ అసోసియేషన్



మధిర ఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గద్దర్ మృతి పట్ల సంతాపం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడిత ,తాడిత వర్గాల తరపున జీవితమంతా పోరాడి ప్రజా యుద్ధ నౌకగా గుర్తింపు పొంది అణగారిన వర్గాల తరఫున ప్రశ్నించే గొంతుకై, నిరంతరం పోరాడిన యోధుడు, గద్దర్ మృతికి సంతాపముగా ఈరోజు మధిర బార్ అసోసియేషన్ న్యాయవాదులు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు .ఈ కార్యక్రమంలో మధిర కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి టీ .కార్తీక్ రెడ్డి న్యాయవాదులు, ఏపీపీ నాగలక్ష్మి మరియు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## తపాలా కార్యాలయాలలో జాతీయ జెండాలు విక్రయాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి




మధిర ఆగస్టు 7 ప్రజాపాల ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానికమధిర సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ వేము బాజీ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈనెల ఆగస్టు 15వ తేదీన నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ సంబరాల వేడుకలను పురస్కరించుకొని మధిర పోస్టల్ సబ్ డివిజనల్ పరిధిలో ఉన్న అన్ని తపాలా కార్యాలయాలలో జాతీయ జెండాలు విక్రయాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మధిర సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ వేము బాజీ బాబు విలేకరుల సమావేశంలో తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా కావాల్సినవారు పోస్ట్ ఆఫీస్లలో 25 రూపాయలు చెల్లించి జెండాను పొందవచ్చన్నారు. పోస్టల్ వెబ్సైట్ ఆన్లైన్ ద్వారా కూడా బుక్ చేసుకుని జాతీయ జెండాను పొందవచ్చున్నారు. ఈనెల 12వ తేదీ వరకు ఆన్లైన్ బుకింగ్ అవకాశం ఉంటుందన్నారు. ఆన్లైన్లో జాతీయ జెండాను బుక్ చేసుకున్న వారికి పోస్ట్ మాన్స్ ఇంటికి వచ్చి జాతీయ జెండాలు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ వెంకటేష్




మధిర రూరల్ ఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ప్రజలు సీజన్ వ్యాధులు పట్ల ప్రభుత్వం ఉండాలని డాక్టర్ వెంకటేష్ తెలిపారుటైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నిర్మూలనకు కొన్ని సూచనలు చేసిన మాటూరుపేట పీహెచ్సీ డాక్టర్ వెంకటేష్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్లోరినేషన్ చేసిన రక్షణ నీటిని తాగాలి.వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకో వాలి.ఆహార పదార్థాలపై ఎప్పుడూ మూతలు ఉంచాలి. దుమ్ము, ధూళి పడ కుండా, ఈగలు వాలకుండా చూడాలి.నీటి వనరులను ఎల్లప్పు డూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి. భోజనానికి ముందు, మలమూత్ర విసర్జనల తరువాత చేతులను సబ్బుతో శుభ్రపర్చుకోవాలి. దోమలు పెరిగేందుకు అనువుగా ఉండే నీటినిల్వలను నిర్మూలిం చాలి.తాగి పారేసిన కొబ్బరి బొండాలను ముక్క లుగా చేసి చెత్త కుండిలో వేయాలి.ఓవర్ హెడ్ ట్యాంకులు, నీటి నిల్వ పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. వ్యర్థాలు, చెత్త, చెట్ల కొమ్మలను కాల్వల్లోపూలకుండీల తొట్టెల్లోని నీటిని వారానికి ఒకసారి మార్చాలి. ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు సన్న జాలిని కట్టాలి. ఎదోమతెరలు తప్పని సరిగా వాడాలి. వారంలో మంగళవారం, శుక్రవారం రోజులను డ్రైడే గాపాటిం చాలి.చేయకూడని పనులు. కలుషిత నీటిని తాగకూడదు. ఇంటి అవ సరాలకు, స్నానాలకు కూడా కలుషిత నీటిని వినియో గించొద్దు మురుగు చేతులతో ఆహారం, నీరు తీసుకో కూడదు. ఈగలు వాలిన స్వీట్లు, పండ్లు తీసు కో రాదు.బావులు, చెరువులు, కాలువలు, బోర్లు, ఇంటి పరిసరా ల్లో మలమూత్ర విసర్జనలు చేయరాదు. ఆయన తెలిపారు

## తమిళనాడు వాసి ఎర్రుపాలెం రైల్వే స్టేషన్లో మృతి



ఎర్రుపాలెం ఆగస్టు7 ప్రజా పాలన ప్రతినిధివిధి నిర్వహణలో కీమేన్ బాధ్యతలు నిర్వహిస్తున్న దేవరకొండ రాజశేఖర్ సోమవారం రైల్వే నిలయం ఒకటో ఫ్లాట్ ఫారం మీద పండుకొని ఉన్న వ్యక్తిని గమనించి ఎర్రుపాలెం స్టేషన్ మాస్టర్కు తెలిపారు.వారు పరిశీలించి మృతి చెందినట్లు గుర్తించి ఖమ్మం జి ఆర్ పి పోలీసులకు సమాచారం అందించారు.వారు ఘటన స్థలానికి చేరుకొని మృతుని పూర్తి వివరాలను సేకరించి తమిళనాడు రాష్ట్ర వాసిగా గుర్తించారు. జిఆర్పి పోలీసులు సమాచారం ప్రకారం ఉదయం సుమారు 09:00 గం // సమయమున కు ముందు కిలోమీటర్ నెంబర్ 544/18-20 ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ నెంబర్1 పై తవాసి సన్నాఫ్ బల్కానంద్, వయస్సు 39 సంవత్సరాలు తూర్పు రోడ్డు, పెరంగం మనల్లూర్ పేరెలార్ తమిళనాడు స్టేట్ అను వ్యక్తి సహజ మరణం పొందాడని తెలిపారు మృతుడు ప్రస్తుతము కూసుమంచి లో బేకరీ షాపులో పనిచేస్తున్నాడని గతంలో ఎర్రుపాలెం బేకరీ షాపులో కూడా పనిచేశాడని చెప్పారు కూసుమంచి నుండి శనివారం తన స్వగ్రామానికి వెళుతూ ఎర్రుపాలెం వచ్చినట్లు సమాచారం. ఇట్టి కేసుని ఖమ్మం జి ఆర్ పి ఎస్ ఐ పి. భాస్కర రావు సి ఆర్ నెంబర్ 92/2023 యు ఎస్ 174 సి ఆర్ పి సి క్రింద నమోదు చేయగా మధిర జి ఆర్ పి అవుట్ పోస్ట్ ఇంచార్జ్ ఎస్ వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి అన్నం సేవా ఫౌండేషన్ సభ్యుడు మునుగోటి నరసింహారావు సహకారంతో తరలించినట్లు తెలిపారు

## అర్హతలు లేని ఫిజియోథెరఫీస్టుల పై చర్యలు తీసుకోవాలి



మంచిర్యాల టౌన్, ఆగష్టు 07, ప్రజాపాలన: అర్హతలు లేని ఫిజియోథెరఫీస్టు ల పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఫిజియోథెరఫీ డాక్టర్స్ సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. ప్రజావాణి ఫిర్యాదు పై కలెక్టర్ వెంటనే స్పందించి డిప్యూటీ డి ఎం హెచ్ ఒ విజయనిర్మల కు ఆదేశాలు ఇచ్చారు. తక్షణమే అర్హతలు లేని ఫిజియోథెరఫీస్టు ల పై చర్య తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో నకిలీ ఫిజియోథెరఫీస్టుల ప్రాక్టీస్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నం అర్హత లేని ఫిజియోథెరఫీస్ట్ లు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ప్రైవేట్ క్లినిక్ ల లో పని చేయకూడదు ప్రభుత్వ రంగంలో కూడా అర్హత కలిగిన ఫిజియోథెరఫీస్ట్ ద్వారా ఫిజియోట్రీట్మెంట్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఫిజియోథెరఫీ డాక్టర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా బీపీ మండల్ డే వేడుకలు




మంచిర్యాల టౌన్, ఆగష్టు 07, ప్రజాపాలన:ఘనంగా బీపీ మండల్ డే వేడుకలను తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జాగృతి పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్ మాట్లాడుతూ బీపీ మండల్ అగ్రవర్ణాలను ఎదిరించి పార్లమెంట్ లో బీసీలకు రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడం లో ఎంతో కృషి చేశారని వీపీ సింగ్ తన యొక్క పదవికి ముప్పు తెచ్చుకొని అగ్రవర్ణాలకు విలన్ గా మారి బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను పార్లమెంట్ లో ఆమోదించే విధంగా మండల కమిషన్ నివేదిక ఆధారంగానే జరిగిందని గుర్తు చేశారు. ఈ చర్యతో భారతదేశం లోని బీసీలకు రిజర్వేషన్ అనేది 1990 ఆగస్టు ఏడవ తేదీ నుంచి అమలుకు వచ్చింది అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టాల మల్లేష్ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్ కోశాధికారి సల్ల విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు పెద్దపల్లి సూరన్న పట్టణ కార్యదర్శి జక్కం రవీందర్ నులిగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ వుడ్ పాఠశాలను వెంటనే సిజ్ చేయాలి




మంచిర్యాల టౌన్, ఆగష్టు07, ప్రజాపాలన: గ్రీన్ వుడ్ పాఠశాలను వెంటనే సిజ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో టి వి ఎస్, జె వి ఎస్ టి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని గద్దెరగడి లో గల గ్రీన్ వుడ్ పాఠశాల సి బి ఎస్ సి పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెబుతూ అడ్మిషన్లు చేస్తూ అధిక ఫీజులు వసూళ్లు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ పాఠశాలలో సరైన సౌకర్యాలు కూడా లేకుండా బోధించడానికి విద్యార్హత కలిగిన టీచర్లు లేకుండా విద్యార్థులకు ఎలా విద్యను బోధిస్తున్నరని ప్రశ్నించారు. వెంటనే ఈ పాఠశాల పై చర్యలు తీసుకొని పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు.

## నూతనకల్లులో ఎస్సీ కమ్యూనిటీ హాల్కు శంకుస్థాపన చేసిన సర్పంచ్ శ్రీనివాసరావు..



తల్లాడ, ఆగస్టు 7 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన కర్లకంటి వెంకులు (స్థలదాత) స్థలంవద్ద కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా కర్లకంటి వెంకులు, సర్పంచ్ తూము శ్రీనివాసరావుతో పాటు మరి కొంతమంది గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య 25 లక్షల నిధులతో ఈ కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో ఇప్పటికే సీసీ రోడ్లు, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని, అందులో భాగంగా కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, వార్డుమెంబర్లు కర్ల కంటి శ్రీను, నారపోగు జములయ్య, పమ్మి కృష్ణారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల పట్టాల సమస్య పరిష్కారానికి కేటీఆర్ హామీ



మేడిపల్లి, ఆగస్టు 7 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ మండల పరిధిలోని ఉప్పల్, నాచారం, మేడిపల్లి తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు 2008 సంవత్సరంలో ఇచ్చిన ఇళ్ల పట్టాల సమస్య పరిష్కారానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ మినీ శిల్పారామం వద్ద జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత హస్తకళల మ్యూజియం భవనానికి మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తదితరులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ను ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు కలిసి జర్నలిస్టుల ఇళ్ల పట్టాల సమస్యతోపాటు ఉప్పల్ ప్రెస్ క్లబ్ భవనం విషయంపై వినతిపత్రం అందజేశారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, రాబోయేది మళ్లీ తెలంగాణ ప్రభుత్వమేనని జర్నలిస్టులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఉప్పల్ జర్నలిస్టులకు పట్టాలు ఇచ్చిన స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్ ను ఆదేశిస్తామని తెలిపారు. జర్నలిస్టులకు ప్రభుత్వము అండగా ఉంటుందని తెలిపారు.

**ఉప్పల్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి మంత్రి కేటీఆర్ హామీ**

ఉప్పల్ ప్రధాన రహదారిలో దశాబ్దాల క్రితం నుంచి ఉన్న ఉప్పల్ ప్రెస్ క్లబ్ తాత్కాలిక భవనం స్థానంలో కొత్త భవనం నిర్మిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు అండగా ఉంటామని, ప్రెస్ క్లబ్ సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కూకుట్ల నరోత్తం రెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్, ఏవీ శ్రీధర్ రావు, సంయుక్త కార్యదర్శి గుత్తి శేఖర్, ముఖ్య సలహాదారులు కె. చంద్రమౌళి, ఎం. రాం ప్రసాద్ శర్మ, డి.సురేష్, వి.కిషోర్, ఎం.శ్రీశైలం జర్నలిస్టులు రమేష్, నరసింహా రెడి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఫలితాలలో సత్తా చాటిన పేదింటి యువకుడు షేక్ ఖాదర్ పాషా



బోనకల్ , ఆగస్టు 7 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధి లోని రావినూతల గ్రామానికి చెందిన షేక్ కరీం, మీరాభి దంపతుల కుమారుడు షేక్ ఖాదర్ పాషా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సై ఫలితాలలో సివిల్ కేటగిరి జోన్ 4 లో బీసీ )ఇ )కేటగిరీలో మొదటి ప్రయత్నంలోనే సత్తా చాటి ఉద్యోగం సాధించాడు.ఖాదర్ బాషా నీరు పేద కుటుంబం లో పుట్టి తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఖాదర్ బాషా గొప్పగా చదివి తల్లి దండ్రులకు,కుటుంబ సభ్యులకు ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఖాదర్ పాషా ను రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ అభినందించారు. ఈ సర్పంచ్ మాట్లాడుతూ ఖాదర్ పాషాను ఆదర్శంగా తీసుకొని రావినూతల గ్రామంలోని యువతి, యువకులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి మన ఊరికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన కోరారు. అదేవిధంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, ఉప సర్పంచ్ బోయిన్పల్లి కొండలు, జేడీ మూర్తి, దుద్దుకూరి మోహన్రావు, గమడి నరసింహారావు, బొమ్మ కంటి సైదులు, యార్రగని వెంకన్న, పర్శగాని మల్సూర్, మూడవత్ సైదా, షేక్ సైదా, తాళ్లూరి ప్రేమానందం,భూక్యా లక్య, తుడుం మంగయ్య, బానోతు కృష్ణ తదితరులు ఖాదర్ పాషాంం అభినందించారు.

## గద్దర్ కు నివాళులర్పించిన ఐఎఫ్ టీయూ నాయకులు..



తల్లాడ, ఆగస్టు 7 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండల కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు తల్లాడ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కామ్రేడ్ గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా నాయకులు ఎస్ కే లాల్ మియా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలో 1949 ఓ దళిత కుటుంబంలో జన్మించిన గుమ్మడి విట్టల్ రావు అలియాస్ గద్దర్ చిన్ననాటి నుండి అంబేద్కర్ వాదిగా వీధి నాటకాలు ఆడుతూ పాటలు పాడుతూ ఉండేవాడు తన తండ్రి చిన్న కాంట్రాక్టర్గా పనిచేస్తూ గద్దర్ను ఉన్నత చదువులు చదివించాలని ఉన్నత స్థాయిలో ఉంచాలని అనుకునేవాడు కానీ నక్సల్ బరి తెలంగాణ ఉద్యమాలకు ఆకర్షితుడైన గద్దర్ ప్రజా నాట్యమండల్ లో చేరి ఆనాటి నుండి ఈనాటి వరకు పేదలు కార్మిక కర్షక శ్రామిక జనావళి పై భూస్వాములు దోపిడీ పాలకుల వర్గాలు సాగిస్తున్న దోపినివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆయన రాసిన పాటలు తుపాకి తూటాలై ప్రజల్లో వర్గ కసిని రగిలించాయన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ రాఘవ కిట్టు వీరస్వామి, శేషు వెంకట్ గట్టయ్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నారాయణపురంలో తల్లిపాల వారోత్సవాలు..



తల్లాడ, ఆగస్టు 7 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు కల్లూరు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేశ్వరరావు, వార్డ్ మెంబర్ గొడుగునూరి శ్రీనివాసరెడ్డి, టీచర్ పాపయ్య, సూపర్వైజర్ రోజా, అంగన్వాడి టీచర్లు వెంకటరత్నం, అన్నపూర్ణ, ప్రమీల, వెంకటరమణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజం కృష్ణార్జున్ రావును కలిసిన మట్టా దయానంద్..



తల్లాడ, ఆగస్టు 7 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో నాయకులు ఇంజం కృష్ణార్జునరావు, ఇంజం అప్పయ్యలను సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల నాయకులు వడ్డే రామారావు, తాళ్ల జోసెఫ్, పొన్నేం కృష్ణయ్య, దొడ్డా శ్రీనివాస్ రావు, ఫకృద్దీన్,ఇనూస్, బేగ్ నాగుల్ మీరా, బేగ్ అలీబాబు, షేక్ మస్తాన్, షేక్ సైదా, షేక్ సలీం పాల్గొన్నారు.

# పేదల గళం గద్దర్ అన్న అమర్ హై



హైదరాబాద్ 7 ఆగస్టు ప్రజాపాలన: ఎల్. బి. స్టేడియంలో ప్రజా యుద్ధ నౌక ప్రముఖ పేదల గళం గాయకుడు గద్దర్ భౌతికకాయానికి చెన్నయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన అంత్యక్రియల్లో పాల్గొనడం జరిగింది. అనంతరం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య మాట్లాడుతూ...ప్రజా నాయకులు, పేద ప్రజల గొంతుక గద్దర్ అన్న అకాల మరణం విచారకరమని వారి మరణం తెలంగాణ ప్రజానీకానికి బడుగు బలహీన వర్గాల వారికి తీరని లోటన్నారు. నిరంతరం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తూ తన మాటల పాటల ద్వారా ఎంతో మందిని చైతన్యం చేసిన గద్దర్ అన్నకు మాల మహానాడు తరపున జోహార్లు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గద్దర్ అన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నే శ్రీధర్ రావు, బూర్గుల వెంకటేష్, గాజుల నాగరాజు,గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ భైండ్ల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కమల్ కుమార్,గోకుల కళ్యాణ్,మన్మోహన్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## పశువులలో తల్లిపాల వారోత్సవాల ఆవశ్యకత

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పశు వైద్య శిబిరాలు



మధిర రూరల్ ఆగస్టు 7 ప్రజాపాలన ప్రతినిధి మధిర పరిధిలో మండలం లో తొర్లపాడు, సాయి పురం, జాలిముడి గ్రామాలలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, నులిపురుగుల నివారణ మందులు మరియు ముద్దవ్యాధి టీకాల వైద్య శిబిరాలు నిర్వహించినారు.ఈ పశు వైద్య శిబిరాలలో జాలిముడి గ్రామ సర్పంచ్ తడికమళ్ళ ప్రభాకర్, తొర్లపాడు సర్పంచ్ శ్రీమతి పింగళి శిరీష పాల్గొని నులిపురుగుల వ్యాధి నివారణ మందులు పశువుల నోటిలో వేసి శిబిరాలను ప్రారంభించారుఈ వైద్య శిబిరాలలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ మహమ్మద్ రఫీ, లక్ష్మణ రావు పాడి పశువుల పోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ “తల్లిపాల వారోత్సవాల” సందర్భంగా లేగ దూడలకు “ముర్రుపాలు” ఆవశ్యకతను వివరించినారు పశువుల ఎదుగుదలకు, ఆరోగ్యం కొరకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినారు అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు చేసినారుఈ కార్యక్రమం లో వైద్య సహాయకులు కొండలరావు, రమేష్, మరియు సిబ్బంది జాన్ బీ, కరీమున్, సాయి చంద్రిక, భాస్కర్, వెంకటేశ్వర్లు, గోపాల మిత్రులు అప్పారావు, వలరాజు, సురేష్, బోసు, గోవిందు, రైతుల పాల్గొన్నారు

# చిల్కానగర్ డివిజన్ కళ్యాణ్ పూరి కాలనీలో పర్యటించిన రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, ఆగస్టు7 (ప్రజాపాలన ప్రతినిధి) : చిలకానగర్ డివిజన్ కళ్యాణ్ పూరి కాలనీలో, మర్రిచెట్టు స్విమ్మింగ్ పూల్ వద్ద రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారం వేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు ఇట్టి విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది.ఈ విషయంపై వెంటనే స్పందించిన రాగిడి లక్ష్మారెడ్డి ఆ ప్రాంతాన్ని పరిశీలించి నిత్యం దారి గుండా వెళ్లే వాళ్ళు చిత్తాచెదారం రోడ్డు కిరువైపులో వేయడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ చుట్టూ ఉన్న కాలనీ వాళ్ళకి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తద్వారా విషజ్వరాలు మరియు డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వెంటనే జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడిన రాగిడి లక్ష్మారెడ్డి ఇట్టి విషయమై నివారణ చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి కృష్ణ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, సాయిలు యాదవ్ కొండయ్య విజయ్ రాజేష్ సింధు శంకరమ్మ అనిత కరాటే రాజు, పలకల నరసింహారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి సాయి బాబా, ఉప్పల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ బొట్టు వెంకట్ రెడ్డి, నిమ్మ సురేందర్ రెడ్డి, కరాటే రాఘవ, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, చందు యాదవ్, సాల్మన్ బాబు, పవన్ యాదవ్, సన్నీ గౌడ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్ అన్నకు గణ నివాళులు






షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో ప్రజా గాయకుడు దళిత బహుజన బిడ్డలకు మార్గదర్శకం గద్దర్ అన్నకు ఘన నివాళులర్పించిన మన్మరి అంబేద్కర్ సంఘం నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బేగరి అంజయ్య మాట్లాడుతూ గద్దర్ అన్న గత కొంతకాలంగా ఆరోగ్య పరిస్థితి బాగాలేని కారణంగా చికిత్స పొందుతు నిన్న ఆయన తుది శ్వాస విడిచాడు ఆయన మరణం దళిత బహుజనలకు తీరని లోటు ఆయన ఎక్కడ ఉన్న ఆయనఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు దళిత కుటుంబానికి చెందిన అచ్చమ్మ శేషయ్యదంపతులకు జన్మించిన గద్దర్ అన్న దళిత బహుజన సమాజం కోసం కృషిచేసిన వ్యక్తి ఆయన ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ సమాజం కోసం అందులో దళిత బహుజనుల కోసం పాటుపడినటువంటి వ్యక్తి మన గద్దర్ అన్నా అని అన్నారు తన గాత్రంతో బడుగు బలహీన వర్గాల్లో ఉండే ఒక శక్తినిమేల్కొల్పినటువంటి వ్యక్తి అట్టడుగు నుండి ఎలా మేల్కోవాలో మట్టిలో వేసిన విత్తనం మొలకెత్తి వృక్షంల ఎలా మారుతుందో బడుగు బలహీన వర్గాలు ఆ విధంగా మేల్కొనాలి అని దిశా నిర్దేశం చేశారు అని అన్నారు అదేవిధంగా సమాజంలో జరుగుతున్న అన్యాయాలను పాట ద్వారా వినిపించినటువంటి గొప్ప వ్యక్తి తన పాటనే ఒక ఆయుధంగా ఉద్యమాలు నడిపి తెలంగాణ తొలి మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మహోన్నతమైన మనిషి ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపి ప్రజలను చైతన్య పరుస్తూ తన జీవితాన్ని సార్ధకమ్ చేసుకున్నాడని అన్నారు ఈ కార్యక్రమంలో బేగారి అంజయ్య వెంకటేష్ రాజలింగం శంకరయ్య శ్రీకాంత్ రామచంద్రయ్య మహేష్ వాసు అర్జునయ్యా శివ నగేష్ నర్సింలు చెన్నయ్య నారాయణ బందు తదితరులు పాల్గొన్నారు

## మట్టిలో మాణిక్యం గుండేటి సంధ్యారాణి



కొందుర్గు మండల్ విశ్వ నాథ్ పూర్ గ్రామానికి చెందిన గుండేటి సంధ్యారాణి( 25 ) తల్లి తండ్రులు గుండేటి చెంద్రకల, గుండేటి రామ్ రెడ్డి రైతు కుటుంబములినిన్న తెలంగాణ ప్రభుత్వము ప్రకటించిన సబ్ ఇన్స్పెక్టర్ పోస్టుల్లో గుండేటి సంధ్యారాణి సబ్ ఇన్స్పెక్టర్ గా ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా విశ్వనాథ్పూర్ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సంధ్యారాణి లాంటి వాళ్లను తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు తగిన ప్రోత్సాహం అందిస్తే వారు తమకు ఆసక్తి ఉన్న రంగంలో విజయం సాధిస్తారు గ్రామంలో వాళ్ళను స్ఫూర్తిగా తీసుకొని మిగతావారు కూడా ఆసక్తి ఉన్న రంగాల్లో ముందుకు వెళ్లాలని అన్నారు అలా చేసినట్లయితే తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన వారవుతారని అన్నారు గుండేటి సంధ్యారాణి విద్యాభ్యాసం ప్రైమరీ స్కూల్ విశ్వ నాథ్పూర్ లో, 5 తరగతి వరకు త0గెళ్ళపల్లి లో 7వ తరగతి వరకు కొ0ధుర్గ ప్రభుత్వ పాటశాలలో. 10 వ.తరగతి వరకు తెలుగు మీడియాలో చదివి ఇంటర్ మీడియట్ కోసం వారి మేన మామ అగు కొందుర్గు మండల పరిధిలోని పుళ్ళప్ప గూడెం గ్రామానికి చెందిన పట్నం వెంకటరెడ్డి హైదరాబాద్ లో చిన్న ఉద్యోగం చేస్తూ. సంధ్యారానికి సహకరిస్తూ తమ దగ్గర హైదరాబాదులోనే ఉంచుకొని ఇంగ్లీష్ మీడియంలో ఇంటర్ లో చేర్పించి, తరువాత డిగ్రీ పూర్తి చేయడం జరిగింది పల్లెటూరులో చిన్న వ్యవసాయ కుటుంబము లో పుట్టి మేన మామ దగ్గర చధువుకుని సబ్ ఇన్స్పెక్టర్ గా ఎన్నిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులు శ్రేయోభిలాషులు, ఆనంద వ్యక్తం చేశారు గుండేటి సంధ్యారాణీనీకి అభినందనలు తెలియజేశారు....

# అందుకే తమన్నా రాలేదట !



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా కథానాయికగా రాబోతున్న సినిమా భోళా శంకర్. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఈనెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో నిన్న విడుదల ముందస్తు వేడుక నిర్వహించారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హీరోయిన్ తమన్నా మాత్రం హాజరు కాలేదు. దాంతో మెగా ఫ్యాన్స్ 'మా బాస్ సినిమా ఫంక్షన్ కి ఎందుకు రాలేదు ?' అంటూ తమన్నాకి ట్వీట్స్ చేస్తున్నారు. అయితే, తమన్నా భోళా శంకర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రాకపోవడానికి ఓ కారణం ఉందట. ఆమె నిన్న ముంబై లో మరో ఈవెంట్ కి హాజరు అయింది. ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ ఫ్లోరియన్ హురెల్ ముంబయిలో మొట్టమొదటి సారిగా సెలూన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తమన్నా ముఖ్య అతిథిగా హాజరు అయింది. అందుకే భోళా శంకర్ ఈవెంట్ కి తమన్నా రాలేకపోయింది అని తెలుస్తోంది. ఈవెంట్ కి రాకపోయినా.. ప్రమోషన్స్ లో మాత్రం యాక్టివ్ గా పాల్గొంటుందట.

# విజయ్ "ఖుషీ" ట్రైలర్ కి డేట్ ఫిక్స్!




టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో, స్టార్ హీరోయిన్ సమంత లేడీ లీడ్ రోల్ లో నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ ఖుషీ. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. హృదయం ఫేం హేషం అబ్దుల్ వహాబ్ సంగీతాన్ని అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 1, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి, పాటలకు ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం కి సంబందించిన ట్రైలర్ పై మేకర్స్ తాజాగా ఒక అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రం ట్రైలర్ ను ఆగస్ట్ 9 వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఇదే విషయాన్ని వెల్లడించడానికి ఒక కొత్త పోస్టర్ ను విడుదల చేసారు మేకర్స్. ఈ పోస్టర్ విశేషం గా ఆకట్టుకుంటుంది. ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# భయపెట్టడానికి రెడీ అవుతున్న అనన్య నాగళ్ల..!



అనన్య నాగళ్ల మన తెలుగు అందం. హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. చూడటానికి అందంగా ఉంటుంది, ఎక్స్ పోజింగ్ చేయడంలోనూ పెద్దగా వెనకాడదు. అయినా అనన్యకు అనుకున్నంత గుర్తింపు రాలేదనే చెప్పాలి. ఇప్పటి వరకు ఆమె మల్లేశం, వకీల్ సాబ్ వంటి సినిమాలో నటించింది. వకీల్ సాబ్ తో ఆమెకు కాస్త గుర్తింపు దక్కింది. ఆ తర్వాత మళ్లీ పెళ్లి అనే సినిమాలో ఓ చిన్న పాత్రలో మెరిసింది. మధ్యలో కొన్ని సినిమాలు చేసింది కానీ, పెద్దగా క్లిక్ అవ్వలేదు. అయితే, ఈసారి ప్రేక్షకులను భయపెట్టాలని డిసైడ్ అయ్యింది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తంత్ర. హర్రర్ థ్రిల్లర్ గా ఈ మూవీ తెరకెక్కుతోంది. ఈ మూవీలో సీనియర్ హీరో దివంగత శ్రీహరి తమ్ముడి కుమారుడు ధనుష్ హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. వీరితో పాటు, మర్యాద రామన్న ఫేమ్ హీరోయిన్ సలోనీ ఈ మూవీలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు కాగా, తాజాగా ఈ మూవీ పోస్టర్ విడుదల చేశారు. పోస్టర్ చూస్తూనే, ఇదేదో హర్రర్ మూవీ అనే విషయం అర్థమౌతోంది. అనన్య ముఖాన్ని ఎవరో చేతులతో పట్టుకున్నట్లుగా ఉంది ఆ పోస్టర్. చూడగానే భయం కలుగుతోంది? ఇంతకీ ఆ చేతులు ఎవరివి? ఈ మూవీ టీమ్ ఎలా భయపెట్టనుందో తెలియాలంటే, విడుదలయ్యే వరకు ఆగాల్సిందే. హీటెక్కించే కోల్డ్ చాలెంజ్లు తంత్ర శాస్త్రానికి చెందిన విస్తు గొలిపే రహస్యాలను ఈ మూవీ ద్వారా ప్రేక్షకులకు తెలియజేయనున్నారట. ఫస్ట్ కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్, వి ఫిల్మ్ ఫ్యాక్టరీ సంస్థలు సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమా తో శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇది కంప్లీట్ గా ఉమెన్ సెంట్రిక్ మూవీ అని తెలుస్తోంది. మరి, ఈ మూవీ అనన్య కెరీర్ కి ఎంత వరకు ఉపయోగపడుతుందో తెలియాలంటే, కొంతకాలం ఎదురు చూడాల్సిందే. ఇక, ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే మూవీ టీమ్ టీజర్, ట్రైలర్ లతో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బింబిసార 2 గొడవ.. ఈసారి మరింత క్లారిటీ..!



నందమూరి హీరో కళ్యాణ్ రామ్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ సక్సెస్ గా నిలిచినటువంటి చిత్రం బింబిసార. ఈ సినిమాతో అతను ఊహించని స్థాయిలో అయితే క్రేజ్ అందుకున్నాడు. ఇక ఆ సినిమాకు సీక్వెల్ కూడా వస్తుంది అని ఆ మధ్య క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక దర్శకుడు వశిష్ట కూడా సీక్వెల్ చేయాలని అనుకున్నాడు. కానీ అతను తన తదుపరి ప్రాజెక్టును మెగాస్టార్ తో అంతకుమించి అనేలా తెరపైకి తీసుకురావాలి అనే ఆలోచనతో ఉన్నాడు. ఇక కళ్యాణ్ రామ్ ఐతే ఎట్టి పరిస్థితుల్లోనూ సీక్వెల్ ను వీలైనంత త్వరగా తీసుకురావాలని అనుకున్నాడు. ఎందుకంటే జి సంస్థ వీరికి ఏకంగా 100 కోట్ల ఆఫర్ ఇచ్చింది. మొత్తం సినిమా థియేట్రికల్, డిజిటల్ హక్కులను కూడా ఆ రేటుకు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పడంతో కళ్యాణ్ రామ్ వెంటనే మొదలు పెట్టాలని అనుకున్నాడు. కానీ ఈ లోపు దర్శకుడు వశిష్ట మెగాస్టార్ తో సినిమా చేసేందుకు చర్చలు మొదలుపెట్టాడు. దీంతో వారిద్దరికీ మధ్యలో విభేదాలు వచ్చినట్లు అయితే టాక్ వచ్చింది. అయితే బింబిసార సినిమా విడుదలై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా దర్శకుడు సోషల్ మీడియాలో ఒక స్పెషల్ పోస్ట్ చేశాడు. అందులో హీరో కళ్యాణ్ రామ్ పేరుతో పాటు సినిమాకు వర్క్ చేసిన అందరి పేర్లను మెన్షన్ చేసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అయితే హీరో కళ్యాణ్ రామ్ మాత్రం సినిమా గురించి ప్రస్తావించలేదు. అంతేకాకుండా దర్శకుడు చేసిన పోస్ట్ పై కూడా అతను రియాక్ట్ కాలేదు. దీంతో వీరి మధ్యలో విభేదాలు తగ్గలేదు అని మరింత అనుమానాలను కలిగిస్తోంది. ఇక బింబిసార సెకండ్ ప్రాజెక్టును రొమాంటిక్ సినిమా దర్శకుడు అనిల్ పుదురి డైరెక్ట్ చేసే అవకాశం ఉందట. ఈ దర్శకుడు ఇంతకుముందు బింబిసార సినిమాకు విఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ గా కూడా వర్క్ చేశాడు. కాబట్టి అతనిపై కళ్యాణ్ రామ్ కాస్త కాన్ఫిడెంట్ గానే ఉన్నట్లు తెలుస్తోంది. జీ ఇచ్చిన ఆఫర్ తో సినిమాను ఒక 60 కోట్ల లోపు ఫినిష్ చేసి మిగతా 40 కోట్ల ప్రాఫిట్ ను అందుకోవాలని కళ్యాణ్ రామ్ అనుకున్నట్లు అయితే టాక్ వినిపించింది. ఇక వశిష్ట కళ్యాణ్ రామ్ ఆర్ట్స్ లో అయితే మరో సినిమా తప్పనిసరిగా చేయాలి. ఎందుకంటే బింబిసార టైం లోనే అతను ఈ సంస్థలోనే మరొక సినిమా చేయాలి అనే ఒప్పందాన్నికి సంతకం చేశారు. ఇక ఇప్పుడు చిరంజీవి సినిమా మొదలుపెట్టాలి అంటే తప్పనిసరిగా ఒప్పంద విషయంలో ఏదో ఒకటి తేల్చులోవాల్సిన అవసరమైతే ఉంది.

# 'లగాన్' కంటే డబుల్ సాధించిన మాట వాస్తవం




ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో లగాన్ చాలా ప్రత్యేకమైన సినిమా అనడంలో సందేహం లేదు. ఆస్కార్ వరకు వెళ్లిన సినిమా అవ్వడంతో పాటు ప్రతి ఇండియన్ ని కూడా భావోద్వేగంతో కట్టిపడేసే సినిమా అనడంలో సందేహం లేదు. అలాంటి సినిమా కమర్షియల్ గా అప్పట్లో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే లగాన్ విడుదల అయిన రోజే విడుదల అయిన సన్నీ డియోల్ చిత్రం గదర్ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా లగాన్ సాధించిన వసూళ్లతో పోల్చితే రెండు మూడు రెట్లు ఎక్కువ వసూళ్లు నమోదు చేసింది అనేది బాక్సాఫీస్ వర్గాల టాక్. తాజాగా సన్నీ డియోల్ కూడా స్వయంగా ఆ వ్యాఖ్యలు చేశాడు. లగాన్ కంటే తన గదర్ సినిమా రెండు మూడు రెట్ల వసూళ్లు ఎక్కువగా నమోదు చేసిందని పేర్కొన్నాడు. అంతే కాకుండా అప్పట్లో గదర్ సినిమా వ్యాపారం రికార్డు స్థాయి అన్నట్లుగా ఆయన పేర్కొన్నాడు. తాజాగా ఆయన నటించిన గదర్ 2 సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో సన్నీ సదరు వ్యాఖ్యలు చేశాడు. సన్నీ డియోల్ గదర్ సినిమాను అప్పట్లో లగాన్ సినిమాకు పోటీగా అంటే ఆమీర్ ఖాన్ కు పోటీగా విడుదల చేయడం జరిగింది. ఇప్పుడు గదర్ 2 సినిమాను బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ నటించిన ఓమై గాడ్ 2 సినిమాకు పోటీగా రిలీజ్ చేసేందుకు సిద్ధం అయ్యారు. అప్పట్లో ఎలా అయితే అమీర్ ఖాన్ సినిమాపై గదర్ సినిమా పై చేయి సాధించిందో ఇప్పుడు అలాగే ఓమై గాడ్ 2 సినిమాపై గదర్ 2 సినిమా పై చేయి సాధిస్తుందనే నమ్మకంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 11న గదర్ 2 తో పాటు ఓమై గాడ్ 2 సినిమాలు రాబోతున్నాయి. ఈ రెండు సినిమాల ఫలితంపై బాలీవుడ్ వర్గాల వారు ఆసక్తిగా ఉన్నారు.

# రామ్ "స్కంద" ఫస్ట్ సింగిల్ కి సూపర్ రెస్పాన్స్!




రామ్ పోతినేని హీరోగా, డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఔట్ అండ్ ఔట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ స్కంద. ఈ చిత్రం ను సెప్టెంబర్ 15, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్ రిలీజైన సంగతి అందరికీ తెలిసిందే.శ్రీ లీల, రామ్ ల మాస్ డాన్స్ సాంగ్ కి హైలైట్ గా ఉంది. ఈ పాట ఇప్పటి వరకూ 15 మిలియన్స్ కి పైగా వ్యూస్ ను సొంతం చేసుకుంది. రామ్, బోయపాటి శ్రీను కాంబినేషన్లో రూపొందుతున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989